


ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక




ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి:1 సంచిక:261 శుక్రవారం ,14-11-2025 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

## బెస్ట్ టూరిజం డెస్టినేషన్‌గా

# విశాఖ భవిష్యత్ నగరం

- నౌకాదళ కార్యకలాపాలకు రాష్ట్ర ప్రభుత్వ సంపూర్ణ సహకారం
- వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లాతో సీఎం చంద్రబాబు



విశాఖపట్నం నుండి లక్ష్యం (ప్రతినిధి) :ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో ఈస్ట్రన్ నావల్ కమాండ్ కమాండింగ్ ఇన్ ఛీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా భేటీ అయ్యారు. విశాఖలో సిఐఐ పార్టనర్షిప్ సమ్మిట్‌లో పాల్గొనేందుకు వచ్చిన ముఖ్యమంత్రిని సంజయ్ భల్లా మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నౌకాదళ కార్యకలాపాలపై వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా ముఖ్యమంత్రి వివరించారు. రక్షణ వ్యవస్థలో కీలకమైన భారత నౌకాదళానికి సేవలు అందించే కంపెనీలు, స్టార్టప్‌లను రాష్ట్రానికి ఆహ్వానించే అంశంపై ఇరువురు మధ్య చర్చ జరిగింది. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా స్వదేశీ నౌకా నిర్మాణం, నౌకా సాంకేతికతకు తోడ్పాటును అందించేలా ప్రయత్నం చేస్తున్నట్లు సీఎం తెలిపారు. తూర్పు నావికా దళం నిర్వహించే ఫ్లీట్ రివ్యూలకు ప్రజల నుంచి వస్తున్న అనూహ్య స్పందన స్పైనా సమావేశంలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... విశాఖ అనేక అవకాశాలకు, ప్రతిష్టాత్మక సంస్థలకు కేంద్రం కాబోతుందని అన్నారు. విశాఖ భవిష్యత్ నగరంగా మారుతోందని... దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం, నావీ కలసి పనిచేయాలని అన్నారు. విశాఖ నాలెడ్జ్ ఎకానమీ కేంద్రంగా కానుందని... ఇదే సమయంలో విశాఖను అత్యుత్తమ టూరిజం సెంటర్‌గా కూడా తీర్చిదిద్దేలా ప్రణాళికలు అమలు చేస్తున్నామని సీఎం తెలిపారు. దీనికి తూర్పు నావికాదళం సహకారాన్ని అందించాలని సీఎం కోరారు. నావీ అంటే కేవలం ఫైటింగ్ ఫోర్స్ మాత్రమే కాదని... నావికా దళ విజ్ఞానాన్ని ప్రజలకు చేరువ చేయాల్సిన అవసరం ఉందన్నారు. నావీ మ్యూజియం వంటివి ఏర్పాటు చేయడం ద్వారా యువతకు రక్షణ రంగంపై అవగాహన కల్పించాలని చెప్పారు. ఏపీలో రక్షణ రంగంలో చేరేందుకు యువత చూపుతున్న ఆసక్తి ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని సిఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. నావీ చేపట్టే వివిధ ప్రాజెక్టులకు, కార్యకలాపాలకు అవసరమైన భూమిని ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్దంగా ఉందని సిఎం చంద్రబాబు వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లాకు తెలిపారు.

# విశాఖపట్నంలో జరగనున్న

## 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు ఉప రాష్ట్రపతి



**విజయవాడ, నవంబర్ 13 (లక్ష్యం ప్రతినిధి) :** భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ నేడు విశాఖపట్నంలో జరిగే 30వ సీఐఐ (కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ) పార్టనర్‌షిప్ సమ్మిట్ 2025 ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. రెండు రోజులు జరిగే ఈ సమ్మిట్‌ను సీఐఐ ఆధ్వర్యంలో, భారత ప్రభుత్వ వాణిజ్యం మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖలోని పరిశ్రమ, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భాగస్వామ్యంతో నిర్వహిస్తోంది. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో మొత్తం 45 సెషన్లు, 72 అంతర్జాతీయ వక్తలు, 45 దేశాల నుంచి 300 మంది విదేశీ ప్రతినిధులు సహా 2,500 మంది ప్రతినిధులు పాల్గొననున్నారు. ఈ సమ్మిట్ ద్వారా వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికతల భవిష్యత్ దిశను నిర్ణయించే చర్చలు జరగనున్నాయి.

# ఇటలీ రాయబారితో

## ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ

### ఇటాలియన్ ఇండస్ట్రియల్ క్లస్టర్ ఏర్పాటుపై చర్చ



**విశాఖపట్నం, నవంబర్ 13 (లక్ష్యం ప్రతినిధి) :** ఆంధ్రప్రదేశ్ ఇటాలియన్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ దేశ రాయబారి ఆంటోనియో ఎన్రికో బార్టోలీని కోరారు. విశాఖపట్నంలోని %జ××% భాగస్వామ్య సదస్సు సందర్భంగా వివిధ దేశాల రాయబారులతో సీఎం చంద్రబాబు భేటీ అవుతున్నారు. ఈ భేటీల్లో భాగంగా గురువారం భారతదేశంలోని ఇటలీ రాయబారితో సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఏయే రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు అవకాశాలు ఉన్నాయనే విషయాన్ని ముఖ్యమంత్రి బార్టోలీకి వివరించారు. కీలక రంగాలైన ఆటోమోటివ్, ఆటో విడిభాగాలు, యంత్రాల తయారీ, ఇంధన, ఫ్యాషన్, ఆహార శుద్ధి వంటి రంగాల్లో పెట్టుబడులపై ముఖ్యమంత్రి-ఇటలీ రాయబారి మధ్య చర్చలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ యంత్రాలు, పునరుత్పాదక విద్యుత్ రంగం, నౌకానిర్మాణ రంగాలలో భాగస్వాములు కావాలని ఇటాలియన్ కంపెనీలను ముఖ్యమంత్రి ఆహ్వానించారు. ఏపీ-ఇటలీ మధ్య దీర్ఘకాలిక వాణిజ్యం, పెట్టుబడి సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి ఆంధ్రప్రదేశ్‌లో ఒక ఇటాలియన్ ఇండస్ట్రీయల్ క్లస్టర్ ను ఏర్పాటు చేసే అంశంపై సీఎం చంద్రబాబు-ఇటలీ రాయబారి బార్టోలీ మధ్య చర్చలు జరిగాయి

## 4 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి

# హీరో గ్రూప్ ఎంఓయూ



- రూ.15వేల కోట్ల పెట్టుబడితో ముందుకు వచ్చిన హీరో ఫ్యూచర్ ఎనర్జీస్
- అనకాపల్లి జిల్లాలో టాయ్ పార్క్ ఏర్పాటు చేయనున్న పాల్స్ ప్లష్ సంస్థ
- రామాయపట్నం పోర్టు వద్ద ఫర్నిచర్ క్లస్టర్ సిటీకి స్వీడన్ కు చెందిన జూల్ గ్రూప్ ఆసక్తి

**విశాఖపట్నం, నవంబరు 13 (లక్ష్యం ప్రతినిధి) :** 4 గిగావాట్ల పునరుద్పాతక విద్యుత్ రంగంలో పెట్టుబడులకు హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. రూ.15 వేల కోట్ల వ్యయంతో అనంతపురం, కడప, కర్నూలు జిల్లాల్లో ఈ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ సంస్థ ముందుకు వచ్చింది. ఆ సంస్థ సీఎండీ రాహుల్ ముంజాల్ గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. సీఎం సమక్షంలో ఈ పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలను హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ సంస్థ -ఈడీబీ ఒప్పందాలు కుదుర్చుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ సీఎండీకి ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. గ్రీన్ ఎనర్జీ, హైబ్రీడ్ సొల్యూషన్స్ రంగాల్లోనూ పెట్టుబడులతో ముందుకు రావాలని ముఖ్యమంత్రి కోరారు. డెడికేటెడ్ గ్రీన్ హైడ్రోజన్ పార్క్ ఏర్పాటు చేయాలని సూచించారు. మరోవైపు రామాయపట్నం వద్ద అత్యాధునిక ఫర్నిచర్ తయారీ ప్లాంట్ ఏర్పాటుకు స్వీడన్ కు చెందిన జూల్ గ్రూప్ ముందుకు వచ్చింది. ఆ సంస్థ ఫౌండర్ సీఈఓ టామ్ ఓలాండర్ ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు. రూ.300 కోట్లతో యూనిట్ ఏర్పాటు చేయనున్నామని జూల్ సంస్థ తెలిపింది. నార్వే, స్వీడన్ల నుంచి భారీ దుంగలను దిగుమతి చేసుకుని డోర్లు, విండోలు లాంటి ఉత్పత్తులతో పాటు ప్రీ ఫ్యాబ్రికేషన్ విధానంలో ఇళ్లను కూడా రూపొందిస్తామని జూల్ సీఈఓ టామ్ ఓలాండర్ సీఎం చంద్రబాబుకు వివరించారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి రామాయపట్నం పోర్టు సమీపంలో 500 ఎకరాల్లో ఫర్నిచర్ క్లస్టర్ సిటీ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. అమరావతి నగరంతో పాటు రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని సీఎం వెల్లడించారు. అనంతరం ప్రముఖ ఆటబొమ్మల తయారీ సంస్థ పాల్స్ ప్లష్ టాయ్స్ సంస్థ అధ్యక్షుడు అజయ్ సిన్హా ముఖ్యమంత్రిని కలిసి అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద టాయ్ పార్క్ ఏర్పాటుపై చర్చించారు. చైనా తరహాలో ఆట బొమ్మల తయారీకి సంబంధించిన ఎకోసిస్టంను తయారు చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని సీఎంకు వివరించారు. దీనిపై స్పందించిన సీఎం బొమ్మల తయారీలో స్థానికంగా ఉన్న మహిళలకు ఉపాధి కల్పించాలని సీఎం ఆ సంస్థ ప్రతినిధుల్ని కోరారు.

# రాష్ట్రానికి తిరిగి వస్తున్న

## భారీ పెట్టుబడులు

- రెన్యూ పవర్ ఛైర్మన్ సుమంత్ సిన్హాతో సీఎం చంద్రబాబు భేటీ
- రూ.82,000 కోట్లతో రాష్ట్రంలో 'రెన్యూ పవర్' ప్రాజెక్టులు
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందాలు


2లో

# మహిళలను కించపరిచే చర్యల్ని ఉపేక్షించేదిలేదు..

- మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ స్పష్టం
- పెనుగొండ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ సందర్శనం


2లో

## విశాఖ ఎకనామిక్ రీజియన్ సదస్సులో సీఎం చంద్రబాబు తో కలిసి పాల్గొన్న పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ

(విశాఖపట్నం నుండి లక్ష్యం ప్రధాన ప్రతినిధి) :

తూర్పు తీరంలో విశాఖ ప్రాంతం ఓ మణిహారం. దీనిని గ్లోబల్ ఎకనామిక్ హబ్ గా ప్రభుత్వం తీర్చిదిద్దుతోంది స్వర్ణాంధ్ర 2047 మిషన్ లో భాగంగా సమీకృత, సుస్థిరాభివృద్ధి తో కూడిన సుపరిపాలనను ప్రభుత్వం అందిస్తోంది2029 నాటికి 135 బిలియన్ ఎకనామిగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేలా ప్రయత్నం చేస్తున్నాం20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా ముందుకు సాగుతున్నాం15 మాస్టర్ ప్లాన్ క్లస్టర్లు, పారిశ్రామిక నగర ప్రాంతాలను విశాఖ ఎకనామిక్ రీజియన్ లో తీర్చిద్దుతున్నాంఅర్బన్ మొబిలిటీని రీడిఫైన్ చేస్తున్నాం 77 కిలోమీటర్ల మెట్రో రైల్ ,గ్రీన్, ఇంటెలిజెంట్ గవర్నెన్సు తో పురపాలన సాగేలా 4వేల ఈవీ బస్సులు, వాహనాలను వినియోగించి పర్యావరణ హితంగా తీర్చిదిద్దుతాంసుస్థిర పట్టణాభివృద్ధికి ఓ మోడల్ గా విశాఖ ఎకనమిక్ రీజియన్ ను తీర్చిదిద్దుతాంపౌరులకు ఆధునిక సాంకేతికతతో కూడిన సుపరిపాలన అందించేలా ప్రణాళికలు చేశాంజీవీఎంసీ, వీఎంఆర్డీఏలు ఇతర విభాగాలతో కలిసి ఈ ప్రాంతాన్ని అత్యంత క్రియాశీలకంగా తీర్చిదిద్దుతాంవిశాఖ అభివృద్ధి ప్రయాణం ఇప్పటికే ప్రారంభమైందిగూగుల్ డేటా సెంటర్ , ఐటీ కేంద్రాలతో అభివృద్ధి మోడల్ గా ఈ ప్రాంతం తయారవుతోంది స్వర్ణాంధ్ర విజన్ 2047, వికసిత్ భారత్ లక్ష్యాలలో విశాఖ కీలకంగా మారనుంది

## భవిష్యత్ అవసరాలకు

# అనుగుణంగా ప్రణాళికలు

- ■ అనేక రంగాల్లో పెట్టుబడులకు అనువైన ప్రాంతం ఆంధ్రప్రదేశ్
- ■ గ్రీన్ ఎనర్జీ రంగంలో ముందున్నాం... షిప్ బిల్డింగ్ యూనిట్లకు ప్రాధాన్యం
- ■ ఇండియా-యూరప్ బిజినెస్ పార్టనర్షిప్ రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



2లో

(విశాఖపట్నం నుండి లక్ష్యం ప్రధాన ప్రతినిధి) : రాబోయే కాలంలో ఏయే రంగాలకు ప్రాధాన్యత ఉంటుందో గుర్తించి.. ఆయా రంగాల్లో అభివృద్ధి ప్రణాళికలను సిద్దం చేస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పెట్టుబడులు పెట్టడానికి అనువైన ప్రాంతంగా ఉంటుందని వెల్లడించారు. గురువారం విశాఖలో ఇండియా-యూరప్ బిజినెస్ పార్టనర్షిప్ రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సుస్థిరాభివృద్ధిలో భారత్-యూరప్ దేశాల మధ్య సహకార భాగస్వామ్యంపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ఆర్మేనియా ఆర్థిక వ్యవహారాల మంత్రి గివార్గ్ పొపాయాన్, నెదర్లాండ్స్, ఫ్రాన్స్, జర్మనీ, అర్మేనియా తదితర దేశాలకు చెందిన ప్రతినిధులు, భారత్ ఫోర్జ్ వైస్ ఛైర్మన్ అమిత్ కళ్యాణి సహా వివిధ కంపెనీలకు చెందిన ఛైర్మన్లు, సీఈఓలు, సీఐఐ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంతోపాటు.. ఇంటరాక్షన్ సదస్సులో పాల్గొన్న ముఖ్యమంత్రి వివిధ అంశాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."విశాఖ అద్భుతమైన సాగర తీర నగరం, మంచి వనరులు ఈ ప్రాంతంలో ఉన్నాయి. అమెరికా వెలుపల గూగుల్ అతిపెద్ద ఏఐ డేటా సెంటర్‌ను విశాఖలోనే ఏర్పాటు చేస్తోంది. సబ్ సీ కేబుల్ కూడా ఈ ప్రాంతం నుంచే ఏర్పాటు అవుతోంది. గతంలో ఐటీని ఆంధ్రప్రదేశ్‌లో ప్రోత్సహించాం. గూగుల్, ఆడోబ్, మైక్రోసాఫ్ట్ వంటి పెద్ద సంస్థల సీఈఓలుగా భారతీయులే ఉన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వచ్చిన ఆర్ధిక సంస్కరణల తర్వాత పరిస్థితులు అన్నీ మారిపోయాయి. జీవన ప్రమాణాలు గణనీయంగా పెరిగాయి. వాటికి అనుగుణంగా సంపద పెరగాల్సి ఉంది. దీని కోసం ఆంధ్రప్రదేశ్‌లో వివిధ రకాల పరిశ్రమల్ని ప్రోత్సహిస్తున్నాం. కేంద్రం ప్రారంభించిన భారత్ క్వాంటం మిషన్ నుంచి అవకాశాలను అందిపుచ్చుకున్నాం... దేశంలో తొలి క్వాంటం వ్యాలీని ఏపీ రాజధాని అమరావతిలో ఏర్పాటు చేస్తున్నాం. అలాగే డ్రోన్ల వినియోగం... వివిధ రంగాల్లో పని చేసే వారికి... అలాగే డిఫెన్సు రంగంలో ఉన్న వారికి ఉపయోగపడాలి. వీటి తయారీ పెరగాలి. అందుకే ఏపీని డ్రోన్ తయారీకి కేంద్రంగా చేయాలని భావిస్తున్నాం. కర్నూలు జిల్లాలో డ్రోన్ సిటీ ఏర్పాటు చేస్తున్నాం. స్పేస్ అప్లికేషన్లు కూడా రోజురోజుకీ పెరుగుతున్నాయి. ఏపీలో స్పేస్ సిటీని ఏర్పాటు చేస్తున్నాం."అని ముఖ్యమంత్రి వివరించారు.

### పోర్టులే మా బలం

"ఇప్పుడు గ్రీన్ ఎనర్జీ ప్రాధాన్యం కూడా పెరిగింది. సౌర, పవన, పంప్డ్ ఎనర్జీ రంగాల్లో ఏపీ బలంగా ఉంది. గ్రీన్ ఎనర్జీ రంగంలో భారత్ 500 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అందులో 160 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాలని ప్రయత్నిస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా భూతాపం వల్ల ప్రకృతి విపత్తులు విధ్వంసం సృష్టిస్తున్నాయి. క్లౌడ్ బరస్ట్ లాంటి ప్రకృతి విపత్తులతో నగరాలు నీట మునిగే పరిస్థితి ఉత్పన్నం అవుతోంది. 40 సెంటిమీటర్ల వర్షపాతం ఒకే చోట పడుతోంది. గ్లోబల్ వార్మింగ్ వల్లే ఈ ఉత్పాతాలు సంభవిస్తున్నాయి. అందుకే మనం అంతా కలిసి గ్రీన్ ఎనర్జీ వైపు ముందడుగు వేయాలి. ప్రస్తుతం సౌర, పవన, పంప్డ్ ఎనర్జీ రంగాల్లో ఆంధ్రప్రదేశ్ పనిచేస్తోంది. త్వరలోనే ఆంధ్రప్రదేశ్ గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా తయారవుతుంది. ఏపీకి వస్తున్న డేటా సెంటర్లకు కూడా గ్రీన్ ఎనర్జీని సరఫరా చేస్తాం. మనం అంతా కలిసి మానవాళి సంక్షేమానికి పనిచేద్దాం. అలాగే పోర్టు రవాణా రంగంలో ఏపీలో అవకాశాలు ఉన్నాయి. పెద్ద ఎత్తున పోర్టులను నిర్మిస్తున్నాం. పోర్టులను వివిధ నెట్వర్క్ లకు అనుసంధానిస్తున్నాం. రైల్వే, ఎయిర్ పోర్టులతో పాటు.. దేశాల్లోని వివిధ ప్రధాన నగరాలకు ఏపీలోని పోర్టులతో అనుసంధానించేలా ప్రణాళిక రూపొందిస్తున్నాం. ప్రస్తుతం భారత్ దేశం నౌకా నిర్మాణంలో మరింత పురోగతి సాధించాల్సిన అవసరం ఉంది. ఈ రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు ఆహ్వానిస్తున్నాం. నౌకా నిర్మాణ రంగంలో అపారమైన అవకాశాలను వినియోగించుకోవాలి కోరుతున్నాం."అని సీఎం చెప్పారు.

## - ఆలయంలో ప్రైవేటు వ్యక్తి దురుసుతనంపై

## ఫిర్యాదిచ్చిన మహిళా భక్తులు







(మొదటిపేజీ తరువాయి )

**పశ్చిమ గోదావరి:నవంబర్ 13 (లక్ష్యం ప్రతినిధి) :**

మహిళలను మాటలతో కించపరిచే చర్యలు సైతం హింస కిందనే పరిగణించాల్సి వస్తుందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ చెప్పారు. అవమానకరమైన పదాలను వాడి కించపరిచే ఏ స్థాయి వారినైనా మహిళా కమిషన్ ఉపేక్షించేదిలేదని ఆమె స్పష్టం చేశారు. గురువారం పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయా న్ని మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ సందర్శించారు. వాసవి అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక మహిళా భక్తులతో విజ్ఞప్తి మేరకు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు అక్కడి ఆలయంలో తరచూ తమకు ఎదురవుతున్న చేదు అనుభవాలను మహిళా కమిషన్ చైర్ పర్సన్ ఎదుట ఏకరువు పెట్టారు. ఆలయ సీనియర్ ఉద్యోగి బంధువైన గణేష్ అనే వ్యక్తి అనధికారికం గా పౌరోహిత్యం చేస్తూ మహిళల పట్ల దురుసుగా మాట్లాడుతున్నారని ఫిర్యాదిచ్చారు. పవిత్రమైన క్షేత్రంలో పూజలకు వచ్చిన భక్తులు ఒక ప్రైవేటు వ్యక్తి తిట్లు, శాపనార్థాలకు గురై మనస్తాపం చెందుతున్నారని.. ఆలయానికొచ్చే భక్తులు సంఖ్య తగ్గే ప్రమాదం ఉందని పలువురు బాధితులు రాయపాటి శైలజకు వివరించా రు. ఈ విషయంపై ఇప్పటికే దేవాదాయ శాఖ కమిషనర్ కి సైతం ఫిర్యాదిచ్చినా పట్టించు కోలేదని..మహిళా కమిషన్ తరఫున మాకు న్యాయం జరుగుతుందనే నమ్మకం ఉందని వారంతా రాయపాటి శైలజకు వినతిపత్రం అందించా రు. దీనిపై ఆలయ చైర్మన్ సత్తిబాబు, గుడి ఈవో, పెనుగొండ మండల తహసీల్దారు సమక్షంలోనే మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ స్పందిస్తూ.. పవిత్ర స్థలాల్లో మహిళా భక్తుల భద్రతపై దేవాదాయ శాఖ బాధ్యత వహించాలన్నారు. పెనుకొండలో శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రైవేటు వ్యక్తి దురుసు ప్రవర్తన, దుర్భాషణలపై ఆమె మండిపడ్డారు. భక్తులకు అసౌకర్యం కల్పించి దైవదర్శనానికి ఇబ్బంది కలిగిస్తున్న వ్యక్తి ప్రవర్తన హేయమైనదని.. తక్షణమే అలాంటి వారిని దూరం పెట్టాలని ఈవోని ఆదేశించారు. ఇలాంటి వారి చర్యలతో పూజనీయ స్థలాలు అపవిత్రం అవడాన్ని ప్రతీ ఒక్కరూ ఖండించాలన్నారు. పెనుగొండ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రైవేట్ వ్యక్తుల వ్యవహారశైలిపై విచారణతో చర్యలు కోరుతూ దేవాదాయ శాఖ అధికారులకు మహిళా కమిషన్ తరఫున లేఖ రాస్తామని రాయపాటి శైలజ వెల్లడించారు.

## విశాఖ చేరుకున్న పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

**విశాఖపట్నం, నవంబర్ 13 (లక్ష్యం ప్రతినిధి) :**

విశాఖలోని నోవాటెల్ హోటల్లో మారిటైం బోర్డుతో 3 కంపెనీలు ఒప్పందాలు (%మీూఖం%) చేసుకోనున్న కార్యక్రమంలో సీఎం చంద్రబాబుతో కలిసి పాల్గొనున్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

- రేపు, ఎల్లుండి %జ××% భాగస్వామ్య సదస్సులో పాల్గొనున్న మంత్రి
- రేపు ఏపీ మారిటైం బోర్డు, ఏపీ ఏవియేషన్ రంగాల్లో పెట్టుబడులు పెట్టే సంస్థలతో ఒప్పందాలు (%మీూఖం%)చేసుకోనున్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి
- రేపు సాయంత్రం 10 వ ప్లీనరీ సెషన్ లో రాష్ట్రంలో కోస్తా తీర ప్రాంతంలో ఉన్న అవకాశాలపై.. పెట్టుబడుదారులను ఉద్దేశించి ప్రసంగించనున్న మంత్రి
- తీర ప్రాంత అనుకూలతలను ఉపయోగించుకుని లాజిస్టిక్స్ వ్యయం తగ్గింపు.. తయారీ రంగం బలోపేతం ద్వారా.. దేశ తూర్పు తీర ముఖద్వారంగా ఏపీని తీర్చిదిద్దడంపై చర్చించనున్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి..

# చంద్రబాబు ఒక క్రెడిట్ చోర్

**హైదరాబాద్: నవంబర్ 13 (లక్ష్యం ప్రతినిధి) :**

గత వైయస్ఆర్‌సీపీప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు, వారికి పక్కా ఇళ్లకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చి, ఆ దిశలో 71.8 వేల ఎకరాల్లో 31.19 లక్షల ఇళ్ల పట్టాలను అక్కచెల్లెమ్మలకు ఇచ్చి, వారి పేరు మీదే రిజిస్ట్రేషన్ చేయించడమే కాకుండా, 21.75 లక్షల ఇళ్లు శాంక్షన్ చేయించి కట్టడం మొదలుపెట్టారని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి వెల్లడించారు. రెండేళ్లు కోవిడ్ మహమ్మారి సంక్షోభాన్ని ఎదుర్కొంటూ 9 లక్షలకుపైగా ఇళ్లను వైయస్ఆర్‌సీపీప్రభుత్వం పూర్తి చేసిందని ఆయన తెలిపారు. నిన్న (బుధవారం) చంద్రబాబు ఆర్భాటంగా ప్రచారం చేసి ప్రారంభించిన 3,00,092 ఇళ్లలో, గత ప్రభుత్వ హయాంలోనే 1,40,010 ఇళ్లు దాదాపు పూర్తి కాగా, శ్లాబ్ లెవెల్ వరకు 87,380 ఇళ్ల నిర్మాణం జరిగిందని, ఇంకా వివిధ దశల పనులతో మిగిలిన 66,845 ఇళ్లు ఉన్నాయని గుర్తు చేశారు. అయినా 3 లక్షల ఇళ్లు తామే కట్టినట్లు పచ్చి అబద్ధాలతో సీఎం చంద్రబాబు బిల్డప్ ఇస్తున్నారని, అందుకే ఆయన క్రెడిట్ చోర్ అనేది మరోసారి తేటతెల్లం అయిందని హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన జి.శ్రీకాంత్‌రెడ్డి తేల్చి చెప్పారు.ప్రెస్‌మీట్‌లో వైయస్ఆర్‌సీపీరాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంకా ఏం మాట్లాడారంటే..:చంద్రబాబూ మీ స్కీం హేయం: గత వైయస్ఆర్‌సీపీప్రభుత్వం పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణం చేపట్టడమే కాకుండా.. 2023, అక్టోబరు 12న, ఒకేసారి 7,43,396 గృహ ప్రవేశాలతో ఒక చరిత్ర సృష్టించింది. అది కళ్ల ముందు కనిపిస్తున్న వాస్తవం. అయినా వైయస్ఆర్‌సీపీప్రభుత్వం ఏమీ చేయనట్టుగా, అన్నీ తానే చేసినట్లుగా పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్న సీఎం చంద్రబాబు స్కీం అత్యంత హేయం. తమ ప్రభుత్వం ఏర్పడినప్పటి 18 నెలల్లో స్వయంగా నిర్మించిన 3 లక్షల 92 ఇళ్లు ఒకేరోజు లబ్ధిదారులకు అందజేసినట్టు ప్రచారం చేసుకున్న చంద్రబాబు, అందుకోసం కనీసం గజం స్థలం కొని, సెంటు భూమి అయినా పేదలకు మంజూరు చేసి ఉంటే చూపాలి. అవేవీ చేయకుండా గత వైయస్ఆర్‌సీపీప్రభుత్వ హయాంలో పూర్తయిన ఇళ్లకు రంగులేసి, అప్పటికే ఆ ఇళ్లలో ఉంటున్న వారికి మళ్లీ కీ ఇచ్చి, అవన్నీ తామే కట్టించి, గృహ ప్రవేశం చేయిస్తున్నామని సీఎం చంద్రబాబు నిస్సిగ్గుగా చెప్పుకుంటున్నారు. రాయచోటిలో నిన్న (బుధవారం) ప్రారంభించిన ఇళ్లు గత మా ప్రభుత్వ హయాంలోనే పూర్తయ్యాయి. అందుకు తగిన ఆధారాలన్నీ ఉన్నాయి. అందుకే సీఎం చంద్రబాబు ఒక క్రెడిట్ చోర్.ఏడాదిన్నరగా ఏం జరుగుతోంది?:

గత ప్రభుత్వంలో నాటి సీఎం శ్రీ వైయస్ జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాల రద్దు. కొన్నింటి పేరు మార్పు. నాడు ఏర్పాటైన పరిశ్రమలను కూడా తామే తీసుకొచ్చినట్లు ప్రచారం చేసుకోవడం, రోజూ నిందలు వేయడం, దుష్ప్రచారం చేయడం మినహా, ఈ 18 నెలల కాలంలో చంద్రబాబు ప్రభుత్వం చేసిందేమీ లేదు.

విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు సంబంధించి వాస్తవాలు దాచిన తండ్రీ కొడుకులు అదంతా తమ ఘనత అన్నట్లు మార్కెటింగ్ చేసుకున్నారు. నిజానికి గత వైయస్ఆర్‌సీపీప్రభుత్వ హయాంలోనే అదానీ డేటా సెంటర్ (ఇప్పుడు గూగుల్ డేటా సెంటర్) ఏర్పాటుకు సంబంధించిన ప్రక్రియ మొత్తం పూర్తైంది. అందుకే అదానీ పేరు చెబితే, వైయస్ఆర్‌సీపీప్రభుత్వానికి క్రెడిట్ ఇవ్వాల్సి వస్తుందని గూగుల్ డేటా సెంటర్ అంటున్నారు. ఇంకా వైయస్ఆర్‌సీపీప్రభుత్వంలోనే రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులకు ఒప్పందాలు జరిగితే, అవి కూడా తామే తీసుకొచ్చినట్టు ప్రచారం చేసుకుంటున్నారు.

# భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు











(మొదటిపేజీ తరువాయి )

### ఎస్కార్ట్ ఆఫీసర్లను పెడతాం... పారిశ్రామిక వేత్తలకు ఇబ్బంది లేకుండా చూస్తాం

"స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనే విధానాన్ని అమలు చేసి యుద్ధ ప్రాతిపదికన అనుమతులు ఇస్తున్నాం. కేవలం 45 రోజుల్లోనే అనుమతులు మంజూరు చేసి త్వరితగతిన ఉత్పత్తి చేసేలా ప్రోత్సహిస్తున్నాం. గూగుల్ కూడా రెండు మూడు రోజుల్లో శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించబోతోంది. వారికి కూడా చాలా కొద్ది రోజుల్లోనే అనుమతులిచ్చాం. ప్రోత్సాహకాలు, వేగంగా అనుమతులు ఇవ్వటంలో ఏపీకి పోటీ లేదు. పెట్టుబడులతో ముందుకు వస్తే చాలు ఎస్కార్ట్ ఆఫీసర్‌ను నియమించి పరిశ్రమలు ఏర్పాటు చేసేలా సహకరిస్తాం. ప్రపంచ మార్కెట్‌లో ప్రవేశించడానికి ఆంధ్రప్రదేశ్ గేట్ వే గా ఉంటుంది. పారిశ్రామిక ఉత్పత్తులు, విద్య, వైద్యం, టూరిజం, ఫుడ్ ప్రాసెసింగ్ తదితర రంగాల్లో పెట్టుబడులకు అవకాశం ఉంది. ప్రస్తుతం ఆర్గానిక్ ఆహార ఉత్పత్తుల రంగంలోనూ కీలకంగా పని చేస్తున్నాం. ప్రకృతి సేద్యంలో పండించిన అరకు కాఫీ ఇప్పుడు గ్లోబల్ బ్రాండ్ గా మారింది. ఏపీలో ఉన్న అవకాశాలను పరిశీలించి... ఆయా రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని యూరోప్ దేశాల్లోని పారిశ్రామిక వేత్తలను కోరుతున్నాను. 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అగ్రస్థాయి దేశంగా మారుతుంది, అందులో ఏపీ ముందుంటుంది."అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

విశాఖపట్నం

పెట్టుబడుల సదస్సుకు ముందే భారీగా ఎంఓయూలు కుదుర్చుకున్న రాష్ట్ర ప్రభుత్వం

ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్న ప్రభుత్వం.

ఎంవోయూల కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగం...

- సీఐఐ సదస్సుకు ముందుగానే ఈ స్థాయిలో పెట్టుబడులు రావడం చాలా సంతోషకరం.
- పెట్టుబడులకు ముందుకు వచ్చిన పారిశ్రామిక వేత్తలకు ధన్యవాదాలు.
- జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తున్నారు.
- గూగుల్, ఆర్సెల్లార్ మిట్టల్, బీపీసీఎల్ వంటి భారీ పెట్టుబడులు మన రాష్ట్రానికి వస్తున్నాయి.
- దేశం చాలా వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఆ వేగంలో మనం ముందుడాలి. పెట్టుబడులు సాధించాలి. రాష్ట్రాన్ని పెట్టుబడుల్లో ముందుంచాలి అనేది మా ప్రయత్నం.
- గ్రీన్ ఎనర్జీ రంగంలో రాష్ట్రంలో అనేక అవకాశాలు ఉన్నాయి. మా ఎనర్జీ పాలసీ మంచి ఫలితాలను ఇస్తోంది.
- ఏపీకి 1000 కి.మీ మేర సముద్ర తీరం ఉంది. పోర్టులు, రోడ్లు, రైలు మార్గం వంటి వాటి ద్వారా ఏపీ లాజిస్టిక్స్ రంగానికి కేంద్ర బిందువుగా మారుతుంది.
- రాష్ట్రంలో అన్ని రంగాల్లో పెట్టుబడులకు అవకాశం ఉంది... దీన్ని వినియోగించుకోవాలని పారిశ్రామిక వేత్తలను కోరుతున్నాం.
-హార్టికల్చర్, అగ్రికల్చర్, ఆక్వా కల్చర్ రంగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయి. ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో అవకాశాలు ఉన్నాయి.
- స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఎలక్ట్రానిక్ సిటీ వంటి వాటిని ఏర్పాటు చేసుకుంటున్నాం. రాష్ట్రంలో పెద్ద ఎత్తున మినరల్ వెల్త్ ఉంది. వీటి విలువను మరింత పెంచగలిగే పరిశ్రమలు తెస్తున్నాం.
- ఒక కుటుంబం ఒక వ్యాపార వేత్త అనే నినాదంతో ప్రభుత్వం పనిచేస్తోంది. ఆలోచనలతో వచ్చే వారికి అవకాశాలు కల్పిస్తాం.
- ఒప్పందం చేసుకున్న ప్రతి సంస్థకు భూములు కేటాయిస్తున్నాం. పారిశ్రామిక వేత్తలు వేగంగా పనులు గ్రౌండ్ చేయడానికి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో వెళ్తున్నాం.
- మా ప్రభుత్వం నుంచి అనుమతులు సహా ఏ విషయంలోనూ జాప్యం ఉండదు... మీ వైపు జాప్యం జరిగితే కంపెనీ పెట్టే వరకు వెంటపడతాం. ఫలితం సాధిస్తాం.
- నేను కుటుంబానికి ఒక పారిశ్రామిక వేత్త అన్నాను... కానీ కొన్ని కుటుంబాల నుంచి ఇద్దరు ముగ్గురు వ్యాపారస్తులు వస్తున్నారు.
- జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తెలుగు ప్రజలు సాధిస్తున్న విజయాలకు ఎంతో గర్వకారణం.

# రాష్ట్రానికి తిరిగి వస్తున్న భారీ పెట్టుబడులు

(మొదటిపేజీ తరువాయి )

**విశాఖపట్నం, నవంబర్ 13 (లక్ష్యం ప్రతినిధి) :** గత ప్రభుత్వంలో రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన పరిశ్రమలు భారీ పెట్టుబడులతో తిరిగి రాష్ట్రానికి వస్తున్నాయి. విశాఖలో 14, 15 తేదీల్లో జరిగే 30వ సీఐఐ పార్టనర్షిప్ సమ్మిట్ సమావేశాలకు ముందుగానే రాష్ట్ర ప్రభుత్వంతో ఎంవోయూలు కుదుర్చుకున్నాయి. పునరుత్పాదక విద్యుత్ రంగంలో దేశంలోనే ప్రముఖ సంస్థ రెన్యూ పవర్ రాష్ట్రంలో రూ.82,000 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. ఈ మేరకు విశాఖలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సమక్షంలో రెన్యూ పవర్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. గురువారం రెన్యూ పవర్ చైర్మన్, సీఈవో సుమంత్ సిన్హాతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. పునరుత్పాదక ఇంధన రంగంలో ఏపీ ముందంజలో ఉందని, పర్యావరణ పరిరక్షణతో పాటు... వినియోగదారులకు విద్యుత్‌ను తక్కువ ధరకు అందించడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెట్టుబడుల విషయంలో అత్యుత్తమ విధానాలు అనుసరిస్తోందని, వేగవంతమైన అనుమతులు ఇస్తూ ప్రోత్సహిస్తోందని ఈ సందర్భంగా సుమంత్ సిన్హా కొనియాడారు. గూగుల్ డేటా సెంటర్ విశాఖకు వస్తున్న నేపథ్యంలో భారీగా తలెత్తే విద్యుత్ డిమాండ్ తీర్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సుమంత్ వెల్లడించారు.

**ముందే ప్రకటించిన మంత్రి లోకేష్**

మంత్రి లోకేష్ బుధవారం ఎక్స్‌లో ప్రకటించినట్లుగానే ఇంధన రంగంలో గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన రెన్యూ పవర్ సంస్థ తిరిగి కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెడుతోంది. రూ.60 వేల కోట్ల విలువైన నాలుగు ఎంఓయూలు కుదుర్చుకుంది. గతంలోనే రూ. 22 వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన రెన్యూ పవర్... మొత్తంగా రూ.82,000 కోట్లు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టనుంది. ఒప్పందంలో భాగంగా 6 గిగావాట్ల ఇంగాట్-వేఫర్ ప్లాంట్, 2 గిగావాట్ల పంప్డ్ హైడ్రో ప్రాజెక్ట్, 300 కేటీపీఏ గ్రీన్ అమ్మోనియా సామర్థ్యం, 5 గిగావాట్ల విండ్-సోలార్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ హైబ్రిడ్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయనుంది. తాజా ఎంఓయూల ద్వారా 10 వేలకు పైగా ఉద్యోగాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా రాష్ట్రంలోని యువతకు దక్కనున్నాయి. రెన్యూ పవర్ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో భారతదేశంలోనే అతిపెద్ద హైబ్రిడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టుల్లో ఒకటైన 2.8 గిగావాట్ల విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇందులో 1.8 గిగావాట్ల సోలార్, 1 గిగావాట్ విండ్ ఉంది. అలాగే 2 గిగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ఏర్పాటు చేస్తుంది.



**రైతులతో సోలార్ ప్లాంట్ల ఏర్పాటు యోచన**

మరోవైపు రాష్ట్రంలో వ్యవసాయానికి యోగ్యం కాని భూములు, బీడు భూముల్లో రైతులు స్వయంగా సోలార్, విండ్ విద్యుత్ ఉత్పత్తి చేస్తే ఎంతమేర లాభదాయకంగా ఉంటుంది..., ఎకరానికి ఎంత ఆదాయం వస్తుందనే దానిపైనా రెన్యూ పవర్ చైర్మన్ సుమంత్ సిన్హాతో ముఖ్యమంత్రి చర్చించారు. అలాగే సోలార్ ప్యానెల్స్ ధరలు అధికంగా ఉన్నందున వాటి తయారీ యూనిట్లు రాష్ట్రంలో పెద్దఎత్తున నెలకొల్పేందుకు ప్రోత్సహిస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు.

# ఆరోపణలు చేసి పారిపోవడం పవన్‌కు అలవాటే

చిత్తూరు: **నవంబర్ 13 (లక్ష్యం ప్రతినిధి)**

చిత్తూరు జిల్లా మంగళంపేట భూములపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేసిన ఆరోపణలను వైయస్ఆర్‌సీపీ నేత, ఎంపీ మిథున్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. మంగళంపేట అటవీ భూములను పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆక్రమించారని ఆరోపిస్తూ పవన్ కళ్యాణ్ హెలికాప్టర్‌లో సెల్‌ఫోన్‌లో షూట్ చేస్తున్న వీడియోను తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేయడం పట్ల ఎంపీ మిథున్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు. పవన్ చేసిన ఆరోపణలను నిరూపించాలని సవాల్ విసిరారు. నిరూపించలేకపోతే క్షమాపణ చెప్పాలని మిథున్‌రెడ్డి డిమాండ్ చేశారు. తమ కుటుంబం చట్టబద్ధంగా భూములు కొనుగోలు చేసిందని, అన్ని రికార్డులు పబ్లిక్‌గా ఉన్నాయని, కావాలంటే పబ్లిక్ డొమైన్‌లో చెక్ చేసుకోవాలని మిథున్ స్పష్టం చేశారు. ముందుగా వాటిని పరిశీలించి, ఆ తర్వాతే మాట్లాడాలని సూచించారు. గతంలో కూడా ఎర్రచందనం విషయంలోనూ పవన్ ఇలాగే ఆరోపణలు చేసి పారిపోయారని ఆయన గుర్తు చేశారు. తమపై ద్వేషంతోనే పవన్ ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని ఎంపీ మిథున్‌రెడ్డి మండిపడ్డారు.2000లో చట్టబద్ధంగా కొనుగోలు!మంగళంపేటలో 2000 సంవత్సరంలో పెద్దిరెడ్డి చట్టబద్ధంగా భూములు కొనుగోలు చేశారని ఎంపీ మిథున్‌రెడ్డి పేర్కొన్నారు. ఆ భూములు ప్రైవేట్ వ్యక్తులకు చెందిన పట్టా భూములని 1981 నవంబర్ 11న డైరెక్టర్ ఆఫ్ సెటిల్‌మెంట్స్ అధికారి అసదుద్దీన్ అహ్మద్ ఆర్డర్ జారీ చేశారనని, ఈ ఉత్తర్వులు పొందిన వ్యక్తుల నుంచి 2000లో వాటిని పెద్దిరెడ్డి చట్టబద్ధంగా కొనుగోలు చేసి మామిడితోట, పశువుల పెంపకం చేపట్టారని తెలిపారు. కేంద్ర అటవీశాఖ నుంచి 2022 జూన్ 27న క్లియరెన్స్ పొందిన తరువాతే అక్కడ రోడ్డు నిర్మాణానికి పీసీసీఎఫ్ అనుమతులు ఇచ్చిందని వివరించారు.గతంలో ఈ భూములపై ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో టీడీపీకి చెందిన వెంకటరమణారెడ్డి ఫిర్యాదు చేయడంతో విచారణకు ఆదేశించారని తెలిపారు. దీనిపై అటవీ, రెవెన్యూ శాఖ అధికారులు జాయింట్ సర్వే చేసి అది అటవీ భూమి కాదని.. పూర్తిగా ప్రైవేట్ భూమేనని నిర్ధారించారని వెల్లడించారు. 2014లో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు ఇదే అంశంపై మరోసారి వెంకటరమణారెడ్డి ఫిర్యాదు చేశాడు. దీనిపై విచారణ జరిపిన అధికారులు అది ప్రైవేటు భూమి అని మరోసారి నిర్ధారించారని మిథున్‌రెడ్డి స్పష్టం చేశారు.

## నియోజకవర్గాల అభివృద్ధి కోసం యాక్షన్ ప్లాన్ యూనిట్లు ఏర్పాటు :

# కలెక్టర్ వినోద్ కుమార్





**బాపట్లనవంబర్ 13(లక్ష్యంన్యూస్)**

బాపట్ల, జిల్లాలోని నియోజక వర్గాల అభివృద్ధి కోసం నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణ లో బాపట్ల నియోజ కవర్గ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాల యాన్ని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, శాసన సభ్యులువేగేశన నరేంద్ర వర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గాల అభివృద్ధి కోసం నియోజకవర్గ కేంద్రాలలో శాసన సభ్యులకు కార్యాల యాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఆయన అన్నారు. నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాల యాలలో శాసనస భ్యులు అధికారులతో సమావేశాలు నిర్వ హించుకోవచ్చునని ఆయన అన్నారు. అలాగే ప్రజా సమస్యలపై ప్రజలను కలుసుకొని మాట్లాడు కోవడానికి వారి సమస్యలు పరిష్కరించడానికి మంచి వేదికను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఆయన చెప్పారు. బాపట్ల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాల యం మంచి వాతా వరణంలో ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాల యానికి వచ్చే ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. బాపట్ల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాల యం మోడల్ కార్యాలయంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గంలో ప్రజల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమా లను సమీక్షించు కోవడానికి నియోజక వర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. నియోజక వర్గ కేంద్రాలలో శాసనసభ్యులు ప్రజలకు అందుబాటు లో ఉండాలని ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాల యాలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకున్నారని ఆయన చెప్పారు. బాపట్ల నియోజకవర్గం యూనిట్ కార్యాల యంలో ప్రతి మంగళ, బుధ, శుక్రవారం రోజుల్లో తాను ప్రజలకు అందుబాటు లో ఉంటానని ఆయన చెప్పారు. బాపట్ల నియోజకవర్గ ప్రజలు సమస్యలపై ఎప్పుడైనా తనను కలుసు కోవచ్చునని ఆయన తెలియజేశారు. బాపట్ల జిల్లాలో పర్యాటక రంగం, ఆక్వారంగం, విద్యా రంగం అభివృద్ధి చెందుతుందని రాబోయే రోజుల్లో యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించ డానికి చర్యలు తీసు కుంటామని ఆయన చెప్పారు. సందర్భంగా బాపట్ల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ కార్యాలయ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, శాసనస భ్యులు నరేంద్ర వర్మ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, సి.పి.ఓ ఎస్.రాజు, జిల్లా పంచాయితి అధికారి ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, తహసిల్దార్ సలీమా, తెలుగుదేశం పార్టీ నాయకులు గొల్లపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



**మాచర్ల (లక్ష్యం న్యూస్ )**

మాచర్ల స్థానిక శాఖా గ్రంథాలయంలో గురువారం (నేటి) నుంచి 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమవ ుతున్నట్లు గ్రంథాలయ ఇన్‌ఛార్జి అధికారిణి మాచర్ల మెర్సీ తెలిపారు.బుధవారం స్థానిక గ్రంథాలయ ఆవరణలో విలేకరులతో ఆమె మాట్లాడుతూ... దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహించే గ్రంథాలయ వారోత్సవాలు ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు జరుగుతాయని వెల్లడించారు.ప్రారంభ వేడుకలతో బాలల దినోత్సవంఈ వారోత్సవాలలో నిర్వహించే కార్యక్రమాల వివరాలను మెర్సీ వివరించారు.14వ తేదీ వారోత్సవాల ప్రారంభ వేడుకలు, బాలల దినోత్సవం.15వ తేదీ: పుస్తక ప్రదర్శన, పఠన ప్రాముఖ్యతపై అవగాహన.16వ తేదీ: గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులను స్మరించుకోవడం.17వ తేదీ: కవి సమ్మేళనాలు, సెమినార్‌లు, రచయితల సందేశాలు.18వ తేదీ: పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్, క్రీడా పోటీలు.19వ తేదీ: మహిళలకు రంగవల్లి (ముగ్గులు), అల్లికలు మొదలగు పోటీలు.20వ తేదీ: డిజిటల్ గ్రంథాలయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం, అనంతరం ముగింపు వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాల విద్యార్థులు, సేవా సంస్థ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని గ్రంథాలయ అధికారి మెర్సీ కోరారు.

## నేటి యువత సర్దార్ వల్లభాయ్ పటేల్ ను స్ఫూర్తితో ముందుకు వెళ్ళాలి.

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్,ఐ.ఏ.ఎస్





**బాపట్ల నవంబర్13(లక్ష్యంన్యూస్)**

సర్దార్ వల్లభాయ్ పటేల్ ను స్ఫూర్తిగా తీసుకొని మనందరం జిల్లా దేశం అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి ఉత్సవాలలో భాగంగా గురువారం ఉదయం స్థానిక మున్సిపల్ ఉన్నత పాఠశాల నుండి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ఐక్యాతా ర్యాలీ ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ ను స్ఫూర్తిగా తీసుకొని మనందరం జిల్లా, దేశం అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ముక్కల ముక్కలుగా ఉన్న మన దేశాన్ని ఒకటిగా చేయడానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి మనందరికీ తెలుసునని, దేశాన్ని వివిధ విధాలుగా పరిపాలన లో ఉన్నటువంటి అన్నింటినీ తీసుకొని భారతదేశాన్ని చేయడం జరిగిందని తెలిపారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ "భారతదేశపు ఉక్కు మనిషి"గా ప్రసిద్ధి చెందారు. ఆయన భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ఒక ముఖ్యమైన వ్యక్తి మరియు భారత జాతీయ కాంగ్రెస్ యొక్క సీనియర్ నాయకుడు. ఆయన 1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశం యొక్క మొదటి హోం మంత్రిగా మరియు ఉప ప్రధానమంత్రిగా పనిచేయడం జరిగిందని తెలిపారు.భారతదేశం ఇప్పటికే ప్రగతి పథంలో ఉన్నదని ఆ ప్రగతిని మనందరం ముందుకు తీసుకువెళ్లడానికి కృషి చేయాలన్నారు.అనంతరం అందరి చేత నాదేశం యొక్క ఐక్యాతా,సమగ్రత మరియు భద్రత ను కాపాడడానికి నాకు నేనుగా అంకితమువుతానని జాతీయ ఐక్యాతా ప్రతిజ్ఞ ను చేయించారు.ఈ ర్యాలీ లో మాజీ ఎమ్మెల్సీ పోతుల సునీత, ఉప సంచాలకులు కిరణ్మయి,డి ఈ ఓ.పురుషోత్తం,డి ఎస్ డి ఓ.శ్రీనివాస్ రావు, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి,డి ఎస్ పిలు జిల్లా అధికారులు, బిజెపి నాయకులు ప్రజా ప్రతినిధులు,వివిధ పాఠశాలలు, కళాశాలల,ఇంజనీరింగ్ విద్యార్థులు తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు.

## ఆటో అదుపుతప్పి నలుగురికి గాయాలు

**కొల్లిపర నవంబర్ 13 (లక్ష్యం న్యూస్)**

మండల పరిధిలోని శివపురం గ్రామ బస్టాప్ వద్ద ఈనెల 8వ తేదీన రాత్రి 11 గంటల సమయంలో ప్రమాదవశాత్తు ఆటో ఆక్సిడెంట్ జరిగిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనిపై పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం కొల్లిపర గ్రామానికి చెందిన ఆటో నందివెలుగు నుండి ప్రయాణికులను ఎక్కించుకొని కొల్లిపర గ్రామానికి వస్తుండగా శివపురం గ్రామం బస్టాండ్ వద్దకు ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో ఆటోలో ఉన్న నలుగురికి, డ్రైవర్ కి గాయాలయ్యాయి. ఆటోలో ప్రయాణిస్తున్న చింతాబత్తిని ఎలీషా బుధవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పి.కోటేశ్వరరావు తెలిపారు.





## ప్రపంచ మధుమేహ దినోత్సవం - మధుమేహం నియంత్రణకు జీవనశైలి మార్పులే కీలకం



మాచర్ల (లక్ష్యం న్యూస్)

ప్రతి సంవత్సరం నవంబర్ 14న ప్రపంచ మధుమేహ దినోత్సవం నిర్వహణ సందర్భంగా, మధుమేహం వ్యాధి నియంత్రణ, నిర్వహణపై ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ ఆర్. శ్రీనివాస్ కీలక సూచనలు చేశారు. కృత్రిమ ఇన్సులిన్‌ను కనుగొన్న శాస్త్రవేత్త ఫ్రెడరిక్ బాంటింగ్ పుట్టినరోజు సందర్భంగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. మధుమేహంపై అవగాహనశరీరం ఇన్సులిన్‌ను సరిగా ఉత్పత్తి చేయలేకపోవడం లేదా ఇన్సులిన్‌కు సరిగా స్పందించకపోవడం వల్ల మధుమేహం వస్తుంది. దీని ఫలితంగా రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు పెరుగుతాయి. తరచుగా మూత్ర విసర్జన, అధిక దాహం, అస్పష్టమైన చూపు, కారణం లేకుండా బరువు తగ్గడం మరియు అలసట దీని ప్రధాన లక్షణాలు.

ప్రధాన రకాలు:టైప్ 1 మధుమేహం: శరీరం ఇన్సులిన్ ఉత్పత్తి చేయదు.టైప్ 2 మధుమేహం: శరీరం ఇన్సులిన్‌ను సరిగా ఉపయోగించదు (అత్యధిక శాతం మందిలో ఈ రకమే ఉంటుంది). ఆయుర్వేద జీవనశైలితో నియంత్రణసరైన ఆహారం, క్రమమైన వ్యాయామం, మరియు డాక్టర్ సలహాతో మందులు తీసుకోవడం ద్వారా మధుమేహాన్ని సమర్థవంతంగా నియంత్రించవచ్చని డాక్టర్ శ్రీనివాస్ స్పష్టం చేశారు.ఆయుర్వేద అనుసారం ముఖ్యమైన మార్పులు:ఆహారం: కొవ్వు, ఉప్పు మరియు చక్కెర అధికంగా ఉండే ఆహారాలకు దూరంగా ఉండాలి. పండ్లు, కూరగాయలు, ఫైబర్ ఎక్కువగా ఉన్న ఆహారం తీసుకోవాలి. గోధుమలు, బార్లీ, రాగి, జొన్న వంటి చిరుధాన్యాలు, సోయా, మెంతి, పాలకూర వంటి ఆకుకూరలు తీసుకోవడం మేలు.దాల్చిన చెక్క, ఉసిరికాయ, పసుపు, మెంతులు, నేరేడు, కాకరకాయ, వేప, ఉల్లిపాయలను క్రమం తప్పకుండా ఆహారంలో భాగం చేసుకోవాలి. మద్యపానము, పాలు, నూనె, నెయ్యి, పిండి పదార్థాలు, పెరుగు, తీపి, ఉప్పు, కొత్త బియ్యంతో వండిన అన్నము, బెల్లము, పగటి నిద్ర వంటివి పూర్తిగా మానుకోవాలి.ఉదయాన్నే నడక లేదా వ్యాయామం, యోగ, ధ్యానము, ప్రాణాయామము క్రమం తప్పకుండా చేయాలి. ఒత్తిడిని తగ్గించుకుని, తగినంత నిద్రపోవడం కూడా చాలా ముఖ్యం.

## వివేకానంద 163వ జయంతి సందర్భంగా

### విద్యార్థులకు 'జాగృతి' పోటీలు



మాచర్ల (లక్ష్యం న్యూస్) :స్వామి వివేకానంద 163వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని విద్యార్థినీ, విద్యార్థులలో నైతిక, ఆధ్యాత్మిక విలువలను పెంపొందించే లక్ష్యంతో 'జాగృతి' పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. రామకృష్ణ మిషన్, రాజమండ్రి వారి ఆధ్వర్యంలో, శ్రీ రామకృష్ణ సేవా సమితి, మాచర్ల వారి సౌజన్యంతో ఈ పోటీలు జరుగుతాయని ఆయన వెల్లడించారు.25 ఏళ్లుగా సేవా కార్యక్రమాలుగోవిందరెడ్డి గురువారం విలేకరులతో మాట్లాడుతూ... స్వామి వివేకానంద స్ఫూర్తితో గత 25 సంవత్సరాలుగా విద్యార్థులలో విలువలను పెంపొందించేందుకు ప్రతి సంవత్సరం పాఠశాలలు, కళాశాలలకు వెళ్లి ఈ 'జాగృతి' పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పోటీల వివరాలు:మాచర్ల నియోజకవర్గంలోని హైస్కూల్, కళాశాల స్థాయిలో ఈ పోటీలు నిర్వహిస్తారు.స్వామి వివేకానంద జీవితము, సందేశము అనే పుస్తకంపై పోటీ పరీక్షలు ఉంటాయి. ఈ పోటీలలో పాల్గొనే ప్రతి 20 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఒక బహుమతి తప్పనిసరిగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. నమోదుకు గడువు:ఆసక్తిగల విద్యార్థులు నవంబర్ 30వ తేదీ లోపు తమ పాఠశాల ప్రధానోపాధ్యాయులను గాని, లేదా శ్రీ మెట్టు గోవిందరెడ్డిని గాని కింద పేర్కొన్న సెల్ నంబర్లలో సంప్రదించాలని కోరారు.మెట్టు గోవిందరెడ్డి సెల్ నంబర్లు: 9440006813, 9346162835

# నవంబర్ 17న చలో ఢిల్లీ ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ పి

**నరసరావుపేట నవంబర్ 13 (లక్ష్యం న్యూస్)::**

నరసరావుపేట పట్టణం టౌన్ హాల్లో నందు పత్రిక సమావేశం నిర్వహించిన ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి నాయకులు నవంబర్ 17న చలో ఢిల్లీ, దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన కరపత్రలు ఆవిష్కరణ ఆవిష్కరించారు, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పల్నాడు జిల్లా ఎం ఎస్ పి అధ్యక్షులు కనుమూరి కోటేశ్వరావు మాదిగ, ఎమ్మార్పీఎస్ నరసరావుపేట నియోజకవర్గ ఇన్చార్జి చిరుగూరి నాగరాజు మాదిగ, ఎం ఎస్ పి పల్నాడు జిల్లా సీనియర్ నాయకులు మల్లవరపు బాబు మాదిగ, పాల్గొని మాట్లాడుతూ గవాయి పై జరిగిన దాడికి నిరసనగా విశ్వాసాలు, ధర్మాల పేరుతో విద్వేషాన్ని నింపుకొని రాజ్యాంగాన్ని, చట్టాలను ఏమాత్రం గౌరవించకుండా చేస్తున్న దాడులు, జరుగుతున్న వివక్షతను ఎదుర్కోవడం కోసం ఈనెల 17న జరిగే ఛలో ఢిల్లీకి తరలి రావాలి అని పిలుపునిచ్చారు ఏ ఢిల్లీలో దాడి జరిగిందో, ఎక్కడైతే అవమానం చేశారో అక్కడే ఆత్మగౌరవ ప్రదర్శన చేద్దాం. దాడి జరిగిన తర్వాత స్పందించాల్సిన రాజ్యాంగ వ్యవస్థలు తమ స్వతంత్రతతను కోల్పోయి మౌనం వహిస్తున్న తరుణంలో న్యాయం కోసం, మన ఆత్మగౌరవం కోసం, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడడం కోసం, న్యాయ వ్యవస్థ స్వతంత్రతను, గౌరవాన్ని నిలబెట్టడం కోసం దేశం మొత్తం




మనవైపు చూసేలా పోరాటం చేద్దాం. మహాజన నేత, ఎమ్మార్పీఎస్ అధినేత మంద.కృష్ణ మాదిగ దేశంలో రాజ్యాంగం ప్రబోధించిన సామాజిక,ఆర్థిక,రాజకీయ, సమానత్వాన్ని కోరుకునే శక్తులకు ఒక దిక్సూచి లా కనపడేలా చేద్దాం రండి ఢిల్లీకి యువతరాన్ని వెంటబెట్టుకుని రండి. అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాములు మాదిగ, పల్నాడు జిల్లా జిల్లా ఎం ఎస్ పి అధికార ప్రతినిధి, రమేష్ మాదిగ, మక్కిన పుట్టయ్య మాదిగ, ఎం ఎస్ పి రొంపిచర్ల మండల ఇన్చార్జి బూదాల కిరణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి చరణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ పట్టణ టౌన్ అధ్యక్షులు చిట్టి మాదిగ, మరిదాసు మాదిగ, పట్టెపు కొండా మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## ఐదు క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



**కొల్లిపర నవంబర్ 13 (లక్ష్యం న్యూస్)**

మండల కేంద్రం కొల్లిపర గ్రామంలో అక్రమంగా రేషన్ బియ్యం నిల్వచేసి కోళ్ల ఫారం యజమానులకు అమ్ముతున్నారు అనే సమాచారం బుధవారం అర్ధరాత్రి మండ్రు నిర్మల అనే మహిళ ఇంట్లో ఆకస్మిక దాడులు నిర్వహించగా ఐదు గంటల 67 కేజీల రేషన్ బియ్యం సీట్ చేసి ఆమెపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పి.కోటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రేషన్ బియ్యం వినియోగదారుల వద్ద నుంచి కొనుగోలు చేసి హెూటల్, కోళ్ల ఫారాలకు, రైస్ మిల్లర్లకు అమ్మడం నేరమని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో ఎవరు రేషన్ బియ్యం కొనుగోలు చేయవద్దని హెచ్చరించారు. మండలంలో ఎవరైనా రేషన్ బియ్యం కొనుగోలు చేస్తామని వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

# మాచర్ల చంద్రవంక వాగులో మొసలి హల్‌చల్!

**- భయంతో వణికిన రామా టాకీస్ లైన్ వాసులు**

**- మొసలిని బంధించేందుకు బోన్లు ఏర్పాటు: అటవీ శాఖ అధికారి వెకయ్య**

మాచర్ల : (లక్ష్యం న్యూస్)

మాచర్ల పట్టణంలో గురువారం ఉదయం భయాందోళనలు చోటు చేసుకున్నాయి. పట్టణాన్ని ఆనుకుని ప్రవహించే చంద్రవంక వాగులో మొసలి (మొసలి) దర్శనమివ్వడంతో స్థానికులు కలవరపడ్డారు.రామా టాకీస్ లైన్ ప్రాంతానికి చెందిన ప్రజలు వాగు సమీపంగా వెళ్లిన సమయంలో నీటిలో కదలికలను గమనించి, అది మొసలి అని గుర్తించి వెంటనే అధికారులకు సమాచారం అందించారు. ఈ వార్త ఒక్కసారిగా మాచర్ల ప్రాంతమంతా వ్యాపించడంతో ప్రజలు ఆందోళన చెందారు.బోన్లు ఏర్పాటుకు చర్యలుసమాచారం అందు



కున్న ఫారెస్ట్ శాఖ అధికారి కె. వెకయ్య హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాగు, చెరువుల సమీప ప్రాంతాలకు ఎట్టి పరిస్థిత ుల్లోనూ వెళ్లవద్దని హెచ్చరించారు."ప్రజలను అప్రమత్తం చేయడానికి వాగు పరిసరాల్లో త్వరలోనే ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తాం. అలాగే, మొసలిని పట్టుకునేందుకు ప్రత్యేకంగా బోన్లు ఏర్పాటు చేసి చర్యలు చేపడుతున్నాం," అని అధికారి కె. వెకయ్య తెలిపారు. మొసలిని త్వరగా బంధించి, సురక్షిత ప్రాంతానికి తరలించాలని స్థానికులు కోరుతున్నారు

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
శుక్రవారం ,14-11-2025

## ఘనంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ


# టీడీపీ కమిటీల ప్రమాణ స్వీకారం




**గుంటూరు నవంబర్ 13( లక్ష్మీ న్యూస్)**
జిల్లా టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ డివిజన్ కమిటీలు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్వయంగా కమిటీ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి మేయర్ కోవెలమూడి రవీంద్ర, దేగల ప్రభాకర్, మల్లె ఈశ్వర్ రావు, నియోజకవర్గ పరిశీలకులు సింహాద్రి కనకాచారి తదితరులు హాజరయ్యారు. తొలుత తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి, అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి పార్టీ నేతలను ఉద్దేశించి మాట్లాడుతూఅనుకోని అవకాశంతో గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అడుగు పెట్టాను. అడుగుపెట్టినప్పటి నుంచి ప్రజల నమ్మకం, తెలుగుదేశం పార్టీ గొప్పతనం కలిసినప్పుడే నేను ఏదైనా చేయగలను అనే ధైర్యం వచ్చింది. 50 సంవత్సరాల రాజకీయ అనుభవం లేకున్నా, తల్లిదండ్రులు లేదా తాతలు ఎమ్మెల్యేలు కాకపోయినా కేవలం ఒకటిన్నర సంవత్సరంలోనే గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో విశేష అభివృద్ధి చూపించగలిగాం. ఇది ప్రజల నమ్మకం, కార్యకర్తల కృషి ఫలితం" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ప్రజలతో మమేకమవ్వడం, కార్యకర్తలతో నిరంతరం కలసి ఉండటం తన ధ్యేయమని, ఇందుకోసం ప్రతి మంగళవారం మహిళల గ్రీవెన్స్ డే, బుధవారం కార్యకర్తలతో ముఖాముఖి, గురువారం ఫీల్డ్ విజిట్స్, శుక్రవారం గ్రీవెన్స్ డే కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నాను. ప్రజలతో ఎప్పుడూ మమేకమయ్యే నాయకుడికి ఎప్పటికీ ఓటమి రాదు" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. కార్యకర్తలతో నేరుగా మమేకమయ్యే వేదికగా ప్రతి బుధవారం 'కార్యకర్తలతో ముఖాముఖి' కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. "మీరు ఎప్పుడైనా నాతో నేరుగా మాట్లాడవచ్చు, మూడో వ్యక్తికి ఆస్కారం ఇవ్వకండి. విభేదాలు వస్తే మనం మనం కూర్చొని మాట్లాడుకోవాలి. ఒకరి మీద ఒకరికి ఉన్న అభిప్రాయ భేదాలను సయోధ్యతో పరిష్కరించుకోవాలి" అని పిలుపునిచ్చారు.

## ప్రైవేటు బస్సులపై విస్తృత తనిఖీలు.

### - మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ రంగారావు.





**బాపట్ల రూరల్ నవంబర్ 13(లక్ష్యం న్యూస్):**
బాపట్లలో ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ రంగారావు బుధవారం విస్తృతంగా ప్రైవేటు బస్సులను తనిఖీ చేశారు. బాపట్ల నుంచి హైదరాబాద్, బెంగళూరు, విశాఖపట్నం వంటి పట్టణాలకు వెళ్లే పలు బస్సులపై ఈ తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ప్రైవేటు బస్సులో ఎమర్జెన్సీ ద్వారం తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని, అలాగే ప్రయాణికుల భద్రత కోసం ప్రతి కిటికీ పక్కన హేమర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి కిటికీ అద్దంపై అత్యవసర పరిస్థితుల్లో పగలగొట్టి బయటకు రాగలరనే సూచన స్పష్టంగా రాసి ఉంచాలని ఆయన ఆదేశించారు. ప్రమాదం సంభవించినప్పుడు బస్సు లోపల అలారం వెంటనే మోగేలా ఉండటాన్ని, ఇలాంటివన్నీ రెగ్యులర్‌గా తనిఖీ చేయాలన్నారు. అదేవిధంగా, బస్సులో అగ్నిప్రమాదం జరిగినప్పుడు ఉపయోగించగల అగ్నిని ఆర్పే గ్యాస్ సిలిండర్ ఎప్పుడూ సిద్ధంగా ఉంచాలని డ్రైవర్లకు సూచనలు జారీ చేశారు. ప్రమాద సూచనలు గమనించిన వెంటనే ప్రయాణికులు డ్రైవర్‌ను అప్రమత్తం చేయాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రయాణికుల భద్రతను అగ్రప్రాధాన్యతగా భావించి బస్సు యాజమాన్యాలు, డ్రైవర్లు నిర్లక్ష్యం చేయరాదని రంగారావు హెచ్చరించారు.

## శనగపంట పై రైతు శిక్షణాకార్యక్రమం నిర్వహించిన

## బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థినులు



**యడ్లపాడు నవంబర్ 13 లక్ష్యం న్యూస్**
గ్రామీణ అవగాహన కృషి అనుభవ పథకం లో భాగంగా యడ్లపాడు గ్రామంలో ఉన్న బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థినులు నిర్వహించిన రబీలో రైతులు వేయబోయే శనగ పంటపై రైతు శిక్షణా కార్యక్రమంలో ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ డా? ఎం.నగేష్, ప్రధానశాస్త్రవేత్త (విస్తరణ) డా? పి.వి. సత్య గోపాల్ పాల్గొని, రైతులకు ప్రస్తుతం సాగు చేయ బోయే తన పంట లో పాటించ వల సిన మేలైన యాజమాన్య పద్ధతులను తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ శనగ విత్తే ముందు విధిగా విత్తనశుద్ధి చేయాలన్నారు. ముందుగా కార్బెండ జైమ్ 2.5గ్రామ్ / ఒక కిలో విత్తనం చొప్పున ఆతర్వాత 10గా ట్రైకో డెర్మా పొడితో విత్తన శుద్ధిచేసినట్లయితే పంటను ఎండు తెగుళ్ళు బారి నుండి కాపాడుకోవచ్చు అన్నారు. ఎకరానికి 30-35 కిలోల విత్తనం వాడుకోవాలన్నారు. వరసల మధ్య 12 అంగుళాలు, మొక్కకు మొక్క కు మధ్య 4 అంగు ళాల దూరం విత్తుకోవాలన్నారు. అలాగే ఎకరానికి 18కిలోల యూరియాతోపాటుగా 50 కిలోల డిఏపి ఎరువులేదా 125 కిలోల సింగిల్ సూపర్ పాసేటు వాడుకోవాలన్నారు. డి.ఎ.పి వాడినట్లయితే 8-10 కిలోలు నీరులో కరిగే గంధకాన్ని వేసుకోవాలన్నారు. విత్తిన 24 గంటల లోపు పెండి మిథాలీన్ కలుపు మందును ఎకరానికి 1- 1.2 లీటర్ల చొప్పున వాడు కున్నట్లయితే కలుపును సమర్థమ తంగా నివారించు కోవచ్చున్నారు. కొమ్మలు వేసేదశ లో అలగే గింజ గట్టి పడే దశలో ఒక తేలికపాటి తడి ఇచ్చినట్లుతే మంచి దిగుబడులు వస్తాయని మొదటి సారి శనగ వేసే రైతులు రైజోబియం కల్చరు తోవిత్తన పద్ధి చేసు కోవాల న్నారు. అలాగే శనగపచ్చపురుగు నివారణకుఎకరానికి 4 చొప్పున లింగా కర్షక బుట్టలు వాడుకోవాలన్నారు. జోన్న పంట పొలంచుట్టు ఒక వరుస వేసుకోవాలన్నారు, పక్షి స్థావరాలు ఏర్పాటు చేసుకున్నట్లయితే పక్షులు పురుగు ఉధృతిని తగ్గిస్తాయని, పొలంలో బంతి మొక్కలు అక్కడకకడ వేసుకోవాలన్నారు. ఎన్ పి వి వైరస్ ద్రవణం, వేప గింజల కషాయి వంటివి వాడుకొని చివరి అస్త్రంగా క్లోరాంటిని ప్రోల్ 0.3 మిలీ లేదా ఫ్లూబెండామైడ్ 0.2 మిలీ లేదా ఇండాక్సాకార్బ్ 1 మీలీ లేదా స్పైనోసాడ్ 0.3మిలీ ఒక లీటర్ నీటి చొప్పున కలిపి పిచికారి చేసు కోవాలన్నారు. ఎండు తెగులు, తుప్పు తెగులు ఆశిం చినప్పు డు మెక్సాకొనజూల్ 2 మిలీ లేదా ప్రాపికొన్న ఒక్కటరు నీటికి చొపునకలిపి పిచికారి చేసుకోవాలన్నారు, పంట కాలంలో ఎప్పుడైన మొక్క నీటి ఆవస్యకత ఉన్నట్టయితే మల్టీ కే 5గ్రా ఒక లీటరు చొప్పున కలిపి కలిపి పిచికారి చేసు కున్నట్లు తే తట్టు కుంటుదన్నారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయరైతులు పోపూ శివరామ కృష్ణ, పోపూరి వీరయ్య, కల్లూరి రామారావు, శ్రీనివాస రెడ్డి, కల్లూరి శివరామ కృష్ణ, శ్రీనివాసరావు, మోహన రావు, రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం తర్వాత విద్యార్థినులుశనగ లో ట్రైకో డెర్మాతో విత్తన శుద్ధి ఎలా చేసుకోవాలో రైతులకు చేసిచూపించి వారితో చేయించారు. ఈ కార్య క్రమాన్ని బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థినులు చాందిని, హామీద, జోత్స్న, హర్షిత, భాగ్యశ్రీ, భువ నేశ్వరి, నిర్వహించారు.

## దానాల్లో అన్నదానం ఉత్తమమైంది

### :ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి..!







మాచర్ల ఇంచార్జ్ దుర్గి : నవంబర్ 13 గురువారం ( లక్ష్యం న్యూస్ ):సమాజంలో దానాల్లోకెల్లా అన్నదానం ఎంతో ఉత్తమమైందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని శ్రీ సత్య సాయి కళ్యాణ మండప ప్రాంగణంలో భగవాన్ శ్రీ సత్యసాయి జాతీయ నారాయణ సేవ అన్నదాన భవన నిర్మాణానికి భూమిపూజ చేసి, ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం నూతంనగా నిర్మించిన భోజన శాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జాతీయ నారాయణ సేవ అన్నదాన పథకం కమిటి సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షులు జానికీరామయ్య, యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి, పార్టీ నాయకులు కటకం రామారావు, సూరే వెంకటేశ్వర్లు, బొజ్జా నరసింహారావు, సింగు నాగేశ్వరరావు, పగడాల చెన్నకేశ్వర్లు, శెట్టిపల్లి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## నవభారత నిర్మాత నెహ్రూ పై విమర్శలు తగవు

### - డా|| ఎన్. తులసీ రెడ్డి, రాజ్యసభ మాజీ సభ్యులు




గుంటూరు నవంబర్ 13 (లక్ష్యం న్యూస్) భారత్ సమగ్రాభివృద్ధికి పునాదులు వేసిన నవభారత నిర్మాత పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పై విమర్శలు చేయడం తగదని సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచారాలను గౌరవించే ఆర్.ఎస్.ఎస్ లాంటి సంస్థలు సోషల్ మీడియాలో నెహ్రూ వ్యక్తిగత హననానికి పాల్పడటం దురదృష్టకరమని రాజ్యసభ మాజీ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ మీడియా కమిటీ చైర్మన్ డా౹౹ ఎన్. తులసీ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో జనచైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ కమిటీ ఆధ్వర్యంలో దేశ ప్రగతిలో నెహ్రూజీ పాత్ర అనే అంశంపై జరిగిన చర్చా గోష్టిలో ప్రధాన వక్తగా పాల్గొని డా౹౹ ఎన్. తులసీ రెడ్డి ప్రసంగించారు. నెహ్రూ మిశ్రమ ఆర్థిక వ్యవస్థను ప్రవేశపెట్టి ప్రభుత్వ రంగాన్ని అభివృద్ధి చేసి, పంచవర్ష ప్రణాళికలను అమలు చేసి, అతి పేదరికంలో ఉన్న భారత్ ను ముందుకు నడిపిన మహనీయుడని కొనియాడారు. అమెరికా, రష్యా కూటముల వైపు మొగ్గకుండా అలీన ఉద్యమానికి నాయకత్వం వహించి ప్రపంచ నాయకుడిగా గుర్తింపు పొందినారన్నారు. దేశ విభజన అనంతరం 565 సంస్థానాలను విలీనం చేసి ఫ్రెంచ్ నుండి పుదుచ్చేరిని, పోర్చుగీసు నుండి గోవాను విముక్తి చేసి భారత దేశ సమగ్రతను కాపాడినారని తెలిపారు. మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ ప్రసంగిస్తూ సామాజిక మధ్యమాలలో నెహ్రూ గురించి 79 తప్పుడు కథనాలను ప్రచారం చేస్తున్నారని, మహా పురుషులను గౌరవించే సాంప్రదాయమున్న మనదేశంలో తల్లితండ్రులను, మహిళలను అగౌరవ పరచడం అమానవీయమన్నారు. జవహర్ లాల్ నెహ్రూ కు షేక్ అబ్దుల్లా, మహారాజ హరిసింగ్ లతో గల సత్సంబంధాలతో నేడున్న జమ్మూ కాశ్మీర్ ను కాపాడుకోగలిగామన్నారు. శాసనమండలి మాజీ సభ్యులు కె.ఎస్. లక్ష్మణరావు ప్రసంగిస్తూ ఐఐటి, ఐఐఎం, ఇస్రో, ఎయిమ్స్ , సిఎస్ఐఆర్, డిఆర్డిఓ, ఆర్ ఈ సి లాంటి విద్య పరిశోధనా సంస్థలను, నాగార్జున సాగర్, హీరాకుడ్, భాక్రానంగల్ లాంటి బహులార్ధ సాధక నీటి ప్రాజెక్టులను, బిహెచ్ఈఎల్, ఐడిపిఎల్ , సెయిల్, కోల్ ఇండియా లాంటి పారిశ్రామిక సంస్థలను ప్రారంభించి అభివృద్ధి చేసి దేశం వేగంగా పయనించడానికి కారణ భూతుడైనాడని తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ జవహర్ లాల్ నెహ్రూ జాతీయ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికై 1929లో సంపూర్ణ స్వాతంత్ర్యన్ని సాధించాలనే తీర్మానాన్ని ఆమోదింప చేశారన్నారు. 1921లో సహాయ నిరాకరణ ఉద్యమం, 1930లో ఉప్పు సత్యాగ్రహం, 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, 9 సంవత్సరాల జైలు జీవితం అనుభవించినారన్నారు. ది డిస్కవరీ ఆఫ్ ఇండియా, గ్లిమ్సస్ ఆఫ్ వరల్డ్ హిస్టరీ, లెటర్స్ టు ద డాటర్ లాంటి గ్రంథాలను రచించి సామాజిక, ఆర్థిక, రాజకీయ కోణాలను అవగాహన చేసుకున్న ప్రపంచ మేధావి నెహ్రూ అని అభివర్ణించారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పూర్వ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్. రంగయ్య ప్రసంగిస్తూ రాజ్యాంగ పరిషత్ నిర్మాణంలోనూ, రాజ్యాంగ రూపకల్పన లోను నెహ్రూ క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. రాజ్యాంగ పీఠికను రూపొందించడంలో, ఆదేశిక సూత్రాల రచనలో నెహ్రూది ముఖ్య భూమిక అన్నారు. కేంద్రీయ విశ్వవిద్యాలయ రాజనీతి శాస్త్ర పూర్వ ఆచార్యులు ప్రొఫెసర్ కొండవీటి చిన్నయసూరి ప్రసంగిస్తూ స్వాతంత్ర్య ఉద్యమం సాంస్కృతిక జాతీయవాదం, ఉదార జాతీయవాదం, సోషలిస్ట్ జాతీయ వాదాలుగా కొనసాగిందని, నేడు సాంస్కృతిక జాతీయవాదమే అగ్ర భాగాన చేరి నెహ్రూపై నిందలు వేసిందన్నారు. ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ డి.ఎ.ఆర్. సుబ్రహ్మణ్యం ప్రసంగిస్తూ నెహ్రూ 1956లో ప్రారంభించిన నాగార్జున సాగర్ ఫలితంగా పల్నాడు, కృష్ణా, గుంటూరు జిల్లాలలో సామాజిక, ఆర్థిక, రాజకీయ మార్పులకు కారణ భూతమయ్యిందన్నారు. నెహ్రూ నాడు చాటి చెప్పిన సోషలిజం, సమ్మిళత వృద్ధి, లౌకిక వాదాల పట్ల వ్యతిరేక భావాలు ఉన్న ఆర్ఎస్ఎస్, బిజెపి లాంటి సంస్థలు నెహ్రూపై నిందలు వేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనచైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. ధనుంజయ రెడ్డి, దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్, ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ డా౹౹ ఆలా వెంకటేశ్వర్లు , రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓరుగంటి నారాయణరెడ్డి, వ్యవసాయ శాస్త్రవేత్త ప్రొఫెసర్ ఎన్. వేణుగోపాల్, తెలుగు సాహితీవేత్త డా౹౹ వి. సింగారావు, సీనియర్ జర్నలిస్ట్ చలపతిరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు

## సహకార శాఖ కార్యకలాపాల పై సమీక్షా సమావేశం

### పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా








**నరసరావుపేట నవంబర్ 13 (లక్ష్యం న్యూస్)::**
సహకార శాఖ కార్యకలాపాల పై సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా సహకార అభివృద్ధి కమిటి అద్వర్యంలో పలువిషయాలు చర్చించటం జరిగింది. దానిలో బాగంగా బహుళ ప్రయోజన సౌకర్యాల కేంద్రం (ఎంపిఎఫ్సి) గోడౌన్లు, ప్రాథమిక వ్యవసాయ సంఘాలు కంప్యూటరీకరణ, ప్రాథమిక వ్యవసాయ సంఘాలు ద్వారా పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్లు ఏర్పాట్లు, పల్నాడు జిల్లా అభివృద్ధి మరియు ప్రాథమిక వ్యవసాయ సంఘాల ద్వారా కోల్డ్ స్టోరేజీల నిర్మాణం కోసం ప్రతిపాదిత 5 సంవత్సరాల కార్యాచరణ ప్రణాళిక, ప్రధాన మంత్రి జన ఔషధి కేంద్రాల ఏర్పాటు, సాధారణ సేవా కేంద్రాలు మరియు ప్రతి సంఘములో మృత్తిక పరీక్షా కేంద్రముల (సోయిల్ టెస్టింగ్ సెంటర్స్) ఏర్పాటు, ప్రాథమిక వ్యవసాయ సంఘాల ద్వారా పనిచేయడానికి గ్యాస్ ఏజెన్సీ, ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన అమలు, కారుమంచి ప్రాథమిక వ్యవసాయ సంఘ0 ధాన్యం నిల్వ గోడౌన్, బహుళార్ధసాధక సౌకర్యాల సేవా కేంద్రాల గోడౌన్లను, జాతీయ సహకార డేటాబేస్‌లో డేటాను అప్‌లోడ్ చేయడం, వ్యవసాయ మరియు వ్యవసాయేతర రుణాలు, ఆడిట్ స్థితి మరియు శాఖాపరమైన కార్యక్రమాలు పై చర్చించడం జరిగింది. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా సహకార అధికారి ఎం.నాగరాజు, డివిజనల్ కోపరేటివ్ ఆఫీసర్ తిరుపతయ్య, జిల్లా పశు సంవర్ధక మరియు పాడి పరిశ్రమ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి నాగేశ్వర్ నాయక్, జిల్లా మత్స్యశాఖ అధికారి ఎస్.ఈ, పంచాయత్ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి, జిల్లా అభివృద్ధి మేనేజర్ (డిడిఎం), నాబార్డ్, గుంటూరు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, జిడిసిసి బ్యాంక్ లిమిటెడ్, గుంటూరు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, ఏడి మార్కెటింగ్ మరియు డి.ఆర్.డి.ఏ పిడి ఝాన్సీ రాణి తదితరులు పాల్గొన్నారు.

## కర్నాటి వెంకటేశ్వర్లు పార్థివ దేహానికి

## నివాళులర్పించిన మర్రి రాజశేఖర్



యడ్లపాడునవంబర్ 13లక్ష్యం న్యూస్ :గ్రామ వాస్తవ్యులు కర్నాటి సుబ్బారావు తండ్రి వెంకటేశ్వర్లు స్వర్గస్తులైనారు. విషయంతెలుసుకొన్న శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ వారి స్వగృహం వద్ద ఉన్న పార్థివదేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వారి వెంట కల్లూరి బుజ్జి, రాచమంటి చింతారావు, వేగేశెన అంజిరాజు, కల్లూరు బుల్లియ్య,పోపూరి వేణు తదితరులున్నారు


# మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ప్రమాణ స్వీకారం.





**చిలకలూరిపేట నవంబర్ 13 లక్ష్యం న్యూస్**
పట్టణంలోని ప్రత్తిపాటి గార్డెన్స్ లో బుధవారంనాడు జరిగిన నియోజకవర్గ స్థాయి పార్టీ కమిటీల ప్రమాణ స్వీకార మహెూత్సవంలో మండల అధ్యక్ష, కార్యదర్శులుగా కామినేని సాయిబాబు, కాకుమాను చంటి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా నాదెండ్ల సుందర బాబు ప్రమాణ స్వీకార చేశారు. అనంతరం మాజీమంత్రి, శాసన సభ్యులుప్రత్తిపాటి పుల్లారావు వీరిని శాలువ తో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కూటమి ప్రభుత్వం యొక్క ప్రజా సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అదే విధంగా వైసీపీ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని మార్గ దర్శనం చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు దాసరి ఉషారాణి.నియోజకవర్గ సమన్వయ కర్త నెల్లూరి సదాశివరావు.మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా,మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పోపూరి వెంకయ్య, కనపర్తి లక్ష్మీప్రసాద్, మురుకుట్ల శ్రీధర్ కుమార్ (బుజ్జి),క్లస్టర్ ఇంచార్జి మద్దినీడి శివరామకృష్ణ, మద్దూరి శ్రీనివాసరెడ్డి,యూనిట్ ఇంచార్జి పోపూరి రత్తయ్య, సవాని శరత్, తోకల రాజేష్, తోరాటి వినోద్,వివిధ హెూదాల్లోని నాయకులు పాల్గొన్నారు

# యాంత్రీకరణతోనే రైతుకు వెన్నుదన్ను ..!






**కారంపూడి: నవంబర్ 13 (లక్ష్యం న్యూస్)**
వ్యవసాయంలో యంత్రీకరణ రైతుకు వెన్నుదన్నుల నిలిచి.., సాగును లాభసాటిగా మారుస్తుందని, అందుకే కూటమి ప్రభుత్వం యంత్ర సాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. గురువారం మండల కేంద్రంలోని వ్యవసాయశాఖ కార్యాలయంలో రైతులకు కిసాన్ డ్రోన్ ల అందజేత కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జూలకంటి హాజరయ్యారు. మండల రైతులకు డ్రోన్ లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., వ్యవసాయానికి సంకేతికతను జోడిస్తేనే సాగు ఫలప్రదమౌతోందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గంటా శ్రీనివాసరెడ్డి, వ్యవసాయశాఖ ఏవో నరసింహారావు, సర్పంచ్ బాలు నాయక్, ఎంపీపీ బొల్నేడి శ్రీనివాసరావు, టీడీపీ మండలాధ్యక్షులు గోళ్ల సురేష్ యాదవ్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి పంగులూరి పుల్లయ్య, యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి, మునుగోటి సత్యం, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ, బొమ్మిన శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

# అన్నీవర్గాల అభ్యున్నతే చంద్రబాబు ధ్యేయం..!





**కారంపూడి, నవంబర్ 13 (లక్ష్యం న్యూస్)**
అన్నీవర్గాల అభ్యున్నతే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో పర్యటించిన ఆయన.., ఎస్సీ కాలనీలో రూ. 15 లక్షల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ కు భూమిపూజ చేసి, శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ సత్యనారాయణ, సర్పంచ్ బాలు నాయక్, ఎంపీపీ బొల్నేడి శ్రీనివాసరావు, టీడీపీ మండలాధ్యక్షులు గోళ్ల సురేష్ యాదవ్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి పంగులూరి పుల్లయ్య, యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి, మునుగోటి సత్యం, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ, బొమ్మిన శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

# కందుల కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ..!





కారంపూడి: నవంబర్ 13 (లక్ష్యం న్యూస్)
మండల పరిధిలోని పెదకొదంగండ్ల పంచాయతీ కాకానివారిపాలెంలో టీడీపీ సీనియర్ నాయకులు కందుల వెంకటేశ్వర్లు ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా.., వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. పార్టీ అన్నీ విధాలుగా అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని కోరారు. ఎంపీపీ బొల్నేడి శ్రీనివాసరావు, టీడీపీ మండలాధ్యక్షులు గోళ్ల సురేష్ యాదవ్, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి పంగులూరి పుల్లయ్య, యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి, మునుగోటి సత్యం, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ, కందిమళ్ల లక్ష్మయ్య, గడిపూడి రామకృష్ణ, కోదాటి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు

# వివిఐటి విశ్వవిద్యాలయానికి ఇస్రో ప్రాజెక్ట్ నిధులు


పెదకాకాని, నవంబర్13. లక్ష్యం న్యూస్: భారతదేశంలోని విశ్వవిద్యాలయాలు మరియు పరిశోధనా సంస్థలకు అంతరిక్ష శాస్త్రం మరియు అనువర్తనాలకు సంభందించిన పరిశోధనలను ప్రోత్సహించేందుకు ఇస్రో సంస్థ రెస్పాండ్ కార్యక్రమం ద్వారా అందించు నిధులు 20లక్షల రూపాయలు వివిఐటి విశ్వవిద్యాలయానికి ఆమోదించబడినదని వివిఐటి విశ్వవిద్యాలయం ప్రో ఛాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్ తెలిపారు.ఈసీఈ విభాగానికి చెందిన డా? ఎన్ దుర్గారావు ప్రధాన పరిశోధకుడిగా, డా? ఎమ్.వై. భానుమూర్తి, డా? శేషు చక్రవర్తి సహ పరిశోధకులుగా " లో నాయిస్ టైమ్ అండ్ ఫ్రీక్వెన్సీ ట్రాన్ఫర్ యూజింగ్ ఆప్టికల్ మీడియమ్" అను ప్రాజెక్ట్ ను ఇస్రో బెంగళూరు కేంద్రానికి పంపగా ఇస్రో రెస్పాండ్ కార్యక్రమానికి అమోదించబడినదని వివరించారు. ఈ ప్రాజెక్ట్ కు ఇస్రో 20 లక్షల నిధులు అందిస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఆప్టికల్ ఫైబర్ అధారిత వ్యవస్థ ద్వారా దీర్ఘదూరాలకు తక్కువ శబ్దంతో అధిక స్థిరత్వం కలిగిన ఫ్రీక్వెన్సీ ప్రసార సాంకేతికతను అభివృద్ధి చేయడం దీని ప్రధాన లక్ష్యం అని అన్నారు. వివిఐటి విశ్వవిద్యాలయంకు చెందిన అధ్యాపకులు పరిశోధకులుగా ఉండటం ద్వారా విద్యార్థులను భాగ్వస్వామ్యం చేయడం జరుగుతుందని, ఇస్రో వంటి ప్రతిష్టాత్మక సంస్థ ఆమోదించిన పరిశోధనలలో విద్యార్థులు భాగం కావడం ద్వారా ఉపగ్రహాల తయారీ వంటి అంశాలపై అవగాహన కలుగుతుందని పేర్కొన్నారు.అనంతరం ప్రాజెక్ట్ పరిశోధకులుగా ఉన్న అధ్యాపకులను ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్, వైస్ ఛాన్సలర్ ప్రొ? కొడాలి రాంబాబు, రిజిస్ట్రార్ డాఎం వై.



మల్లికార్జునరెడ్డి, ఆకడమిక్ డీన్ డాఎం కె.గిరిబాబు అభినందిచారు.

# గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయండి

## : పాఠకులకు గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు పిలుపు







**గుంటూరు నవంబర్ 13 లక్ష్యం న్యూస్**
14వ తారీకు నుండి 20 వరకు సాగే 56వ గ్రంథాలయ మహెూత్సవాలను యావత్ ప్రజలు ,,పాఠకులు జయప్రదం చేయాలని గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు కోరారు .గురువారం ఆయన ప్రకటన విడుదల చేశారు. అరండాలపేటలోని గ్రంథాలయ సంస్థలో శుక్రవారం నుండి గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. అతిథుల చేతుల మీదగా ఈ కార్యక్రమం సాగుతుందన్నారు. 20వ తారీకు వరకు ప్రతిరోజు సాంస్కృతిక విజ్ఞాన సాంకేతిక అంశాలు ,పోటీలు, ప్రదర్శనలు సాగుతాయి అన్నారు. ముఖ్యంగా పాఠశాలల కళాశాలల విద్యార్థులకు వివిధ అంశాలపై క్విజ్ ,వ్యాసరచన, డిబేట్ పోటీలు నిర్వహిస్తామన్నారు. అలాగే పర్యావరణ అంశాల పైన, నూతన సాంకేతిక విద్య పైన అవగాహన కల్పిస్తామన్నారు.అలాగే నైపుణ్య అభివృద్ధి శిక్షణ పైన, ప్రైవేట్ కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగాలకు ఉద్దేశించిన జాబ్ మేళాలపైన ,సంపూర్ణ అవగాహన కల్పిస్తామని అన్నారు .ప్రజలంతా ఈ ఉత్సవాల్లో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ముఖ్యంగా పాఠకులు, గ్రంథాలయ ఉత్సవాల్లో పాల్గొవాలని కోటేశ్వరావు పిలుపునిచ్చారు .ఇటీవల జరిగిన బోర్డు మీటింగ్లో తమ డైరెక్టర్స్ వెంకటరామయ్య, రౌతు రామ్మూర్తి ,సోమశేఖర్, పద్మజాతోపాటు సంచాలకులు కృష్ణమోహన్, డిడి పీర్ అహ్మద్ పాల్గొని గ్రంథాలయ పోస్టర్ను విడుదల చేశామన్నారు. గ్రంథాలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని గోనుగుంట్ల వెల్లడించారు గ్రంథాలయాల్లో మౌలిక సదు.పాయాలను, పుస్తక పఠన ఏర్పాట్లను, ఆధునిక సాంకేతిక సాధనాలను అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు. వారోత్సవాల సందర్భంగా మరిన్ని ముఖ్యమైనగ్రంథాలయాల అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని సీఎం చంద్రబాబు, నారా లోకేష్, పవన్ కళ్యాణ్ ల సహకారంతో గ్రంథాలయాలను ఆధునిక విజ్ఞాన కేంద్రాలుగా తీర్చిదిద్దుతామని గోనుగుంట్ల కోటేశ్వరరావు వివరించారు .

# పేట సన్నెగండ్లలో కార్డెన్ సెర్చ్

## - 33 వాహనాలు స్వాధీనం

**- ఎన్నికల ముందు కాంప్లికేట్ గ్రామంలో భారీ పోలీస్ ఆపరేషన్**

**- పల్నాడు ఎస్పీ ఆదేశాలపై గురజాల డీఎస్పీ జగదీష్ ఆధ్వర్యంలో తనిఖీలు**



**కారంపూడి, నవంబర్ 13, (లక్ష్యం న్యూస్)**
స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతలు బలోపేతం చేయడం లక్ష్యంగా కారం పూడి మండలంలోని పేట సన్నెగండ్ల గ్రామంలో గురువారం తెల్లవారుజామున పోలీసులు విస్తృతంగా కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. ఈ గ్రామం రాజకీయంగా సున్నితమైన ("కాంప్లికేట్") ప్రాంతంగా గుర్తించబడటంతో, పల్నాడు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గురజాల డీఎస్పీ శ్రీ జగదీష్ స్థానిక ఎస్ ఐ వాసు తో కలిసి ఈ తనిఖీలు జరిగాయి.

33 వాహనాలు స్వాధీనం
– అనుమానాస్పద వ్యక్తుల పరిశీలన

ఆపరేషన్‌లో పోలీసులు 33 మోటార్ వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. డ్రైవర్ల లైసెన్సులు, వాహన పత్రాలు పరిశీలించారు. అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులను గుర్తించి, వారి వివరాలు సేకరించారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని గ్రామంలోని వీధులు, వాహనాలు, ఇళ్లు పూర్తిగా తనిఖీ చేశారు.సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొనడంఈ కార్డెన్ సెర్చ్‌లో మాచర్ల రూరల్, పిడుగురాళ్ల, గురజాల, దాచేపల్లి సీఐలు నలుగురు, అలాగే ఎస్ఐలు నలుగురు మరియు సుమారు 30 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. పోలీసులు గ్రామంలోని అన్ని దిశల్లో విస్తరించి తనిఖీలు నిర్వహించారు.

సైబర్ నేరాలు, డ్రగ్స్‌పై డీఎస్పీ హెచ్చరిక

**డీఎస్పీ జగదీష్ మాట్లాడుతూ**
"పల్నాడు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ముందస్తు చర్యగా ఈ



కార్డెన్ సెర్చ్ చేపట్టాం. ఎన్నికల సమయంలో చట్టం, శాంతి భద్రతలకు భంగం కలగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉంటారు," అని అన్నారు. అలాగే ప్రజలు సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లింకులు లేదా ఫోన్ కాల్స్‌కు స్పందించవద్దని సూచించారు. యువత డ్రగ్స్ మరియు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటి వినియోగం జీవనాన్ని చెడగొడుతుందని హెచ్చరించారు.

ప్రజల సహకారంతోనే శాంతి భద్రతలు సాధ్యం
డీఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ం "పోలీసులకు సహకరించడం ద్వారా శాంతి వాతావరణం నెలకొంటుంది.అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి," అని చెప్పారు.

# షేక్ గౌస్ సిల్వర్, వీరాంజనేయులు ఎన్నిక



**యడ్లపాడు నవంబర్ 13 లక్ష్యం న్యూస్**
కారుచోల, గుతావారిపాలెం గ్రామ బూత్ యూనిట్ ఇన్‌చార్జ్‌గా షేక్ గౌస్ సిల్వర్ ,కారుచోల గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా వీరాంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.షేక్ గౌస్ సిల్వర్ ప్రమాణ స్వీకారం మాజీ మంత్రి, శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.కారుచోల టీడీపీ కుటుంబ సభ్యులు ఈ ఇద్దరు నూతన నాయకులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# ప్రభుత్వ పాటశాలల్లో విద్యార్థులకు సకల సౌకర్యాలు





**విజయపురిసౌత్ : నవంబర్ 13 గురువారం ( లక్ష్యం న్యూస్)**
ప్రభుత్వ పాటశాలల్లో విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ విజయకుమార్ అన్నారు.గురువారం విజయపురిసౌత్ ప్రభుత్వ ఉన్నత పాటశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను ఎంఈఓ కోట్ల కోటేశ్వరరావుతో కలిసి ఆయన పరిశీలించార.అనంతరం అనంతరం విద్యార్థుల తల్లితండ్రులు, ఉపాద్యాయులు,సిబ్బంది తో సమావేశం అయ్యారు.ఈ కార్యక్రమంలో డిఆర్పి మర్రెడ్డి, పాటశాల ఎస్ఎంసి చైర్మన్ పాత్లావత్ రాంచంద్ నాయక్,షేక్ మస్తాన్,శ్రీను,తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సత్సంకల్పమైన పీ-4 కార్యాచరణ.. విజయవంతం మనందరి బాధ్యత

## - విజన్ - 2047 లక్ష్యసాధన దిశగా పీ-4 కార్యాచరణ, క్షేత్రస్థాయి ఫలితాలపై ప్రత్యేక దృష్టి పెట్టండి : ప్రత్తిపాటి





**చిలకలూరిపేట నవంబర్ 13 లక్ష్యం న్యూస్**

పీ-4, పీజీఆర్ఎస్ (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెస్సెల్ సిస్టమ్) పై సంబంధిత ప్రత్యేకాధికారులు, ఎంపీడీవోలు, రెవెన్యూ, మున్సిపల్, సీవీఏపీయూ (కాన్ స్టెన్సీ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ యంగ్ ప్రొఫెషనల్ మరియు సిబ్బందితో మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుప్రత్యేక సమీక్ష నిర్వహించరు. కూటమిప్రభుత్వ ప్రధాన ఆశయమైన పీ-4 అమల్లో అధికారులు, నిర్లక్ష్యాన్ని వీడాలని, గ్రామ, మండల, పట్టణస్థాయి నాయకులతో సమన్వయం చేసుకుంటూ బంగారుకుటుంబాల కలలు, ఆశయాల్ని నిజం చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో గురువారం ఆయన పీ-4 అమలు, ప్రజలు అందించే అర్జీల పరిష్కారంపై (పీజీఆర్ఎస్) పై నియోజకవర్గ ప్రత్యేకాధికారులు, వివిధ విభాగాల అధికారులు, సిబ్బందితో ప్రత్యక సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ముందు నిలపడంతో పాటు.. పేదరికాన్ని నిర్మూలించి, పేదల జీవితాల్లో వెలుగులు నింపాలన్న సత్సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు పీ-4కు శ్రీకారం చుట్టారని ప్రత్తిపాటి తెలిపారు. పీ-4 విశిష్టత, విధివిధానాలపై అధికారులు అవగాహన పెంచుకొని, ఆచరణలో అద్భుత ఫలితాలు సాధించినప్పుడే ముఖ్యమంత్రి ఆశయం నెరవేరుతుందన్నారు. విజన్ %-% 2047 లక్ష్య సాధన దిశగా అభివృద్ధి, సంక్షేమంలో ఏపీని పరుగులు పెట్టిస్తున్న దార్శనిక నాయకుడి ఆలోచనల అమల్లో మనవంతు పాత్ర పోషించడం మనందరి బాధ్యతనే నిజాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు.

**పేదలకు అండగా నిలవాలన్న ఆలోచనాపరులందరినీ పీ-4లో భాగస్వాముల్ని చేయండి.**

ఎవరికి తోచిన సాయం వారు బంగారు కుటుంబాలకు అందించేలా చూడండి. పేదరిక నిర్మూలనకు దోహదపడే పీ-4లో భాగంగా సచివాలయ సిబ్బంది గుర్తించిన బంగారు కుటుంబాల బాధ్యతల్ని మార్గదర్శులకు అప్పగించడంతో పాటు,మార్గదర్శుల ఎంపికలో అధికార యంత్రాంగం చురుగ్గా వ్యవహరించాలని ప్రత్తిపాటి సూచించారు. స్థానికంగా ఉండే ఎన్ఆర్ఐలు, వివిధ రంగాల్లో స్థిరపడిన వారి వివరాలను ఆయా గ్రామ, మండల, పట్టణ నాయకుల్ని సంప్రదించి సేకరించాలని, వారి ద్వారా మార్గదర్శులకు చేరువ కావాలన్నారు. బంగారు కుటుంబాల పూర్తి సమాచారాన్ని, పేదల స్థితిగతుల్ని ఎన్ఆర్ఐలకు వివరించి, ఏ విధంగా ఆయా కుటుంబాలను ఆదుకోవాలో తెలియచే యాలన్నారు. పేదలకు అండగా నిలవాలనే ఆలోచన ఉన్న ప్రతి ఒక్కరినీ మార్గదర్శుల జాబితాలో చేర్చాలన్నారు. కొంతమంది ఆదాయం తక్కువ ఉన్నా.. ఉన్నంతలో పేదలకు సేవ చేయాలనే సదుద్దేశంతో ఉంటారని, అలాంటివారిని ఒకచోటికి చేర్చి, వారిద్వారా బంగారు కుటుంబాలకు ఏ విధంగా న్యాయం చేయగలమనే దానిపై ఆలోచన చేయాలన్నారు. పేదరిక నిర్మూలనలో భాగస్వాములయ్యే మార్గదర్శులకు ప్రభుత్వం ఏవిధంగా అండగా ఉంటుందో, ఎలాంటి రాయితీలు, ప్రోత్సాహకాలు అందిస్తుందో స్పష్టంగా తెలియచేయాలన్నారు. అవసరమైతే నియోజకవర్గంలోని ఎన్ఆర్ఐలు, భిన్నరంగాల్లో స్థిరపడి, సమాజశ్రేయస్సుని కాంక్షించే స్థితిమంతుల వివరాలు సేకరించి, వారికి బంగారు కుటుంబాల్ని అనుసంధానిస్తూ ప్రత్యేక నెట్ వర్క్ ఏర్పాటు చేయాలని ప్రత్తిపాటి సూచించారు.

**అర్జీదారుల సంతృప్తికర సమాధానంతోనే సమస్య పరిష్కారమైనట్టు..**

ప్రజాసమస్యల పరిష్కార వేదికలో (పీజీఆర్ఎస్) భాగంగా ప్రతివారం క్రమంతప్పకుండా ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్నామని, తన ఆదేశాలు, సూచనల్ని గౌరవించి, వాటి పరిష్కారంలో ఎంత చిత్తశుద్ధితో ఉన్నామనే అంశంపై ప్రతి అధికారి, ఉద్యోగి ఆత్మపరిశీలన చేసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. ముఖ్యమంత్రి కార్యాలయం ప్రజాసమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని, రోజువారీగా వస్తున్న అర్జీలు..పరిష్కారమయ్యేవి.. పూర్తిగా పరిష్కారమయినవి.. చివరిగా అర్జీదారుల సంతృప్తికర స్థాయిని కూడా తెలుసుకుంటున్నారని, అదేవిధంగా అధికారులు సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని ప్రత్తిపాటి సూచించారు. ప్రజల అర్జీలు అధికారులకు పంపాక, అవి ఏదశలో ఉన్నాయో, అర్జీదారుల్ని, యంత్రాం గాన్ని సంప్రదించే బాధ్యతను కార్యాలయ సిబ్బంది సక్రమంగా నిర్వర్తించాలని ప్రత్తిపాటి ఆదేశించారు. సమావేశంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, మూడు మండలాల ఎంపీడీవోలు, పి4 మహమ్మద్ అలీ, ప్రత్యేక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పల్నాటి ఉత్సవాలలో విశిష్ట ప్రాంతం కారంపూడి నాగులేరు

**- అలనాటి నాగావలి నది నేటి నాగులేరు - దక్షిణ కాశీగా చరిత్ర ప్రసిద్ధి**



నవంబర్ 13, కారంపూడి, (లక్ష్యం న్యూస్)

కారంపూడి పట్టణం ప్రాక్యతి చెందిన నాగావలి నదిగా పేరొందిన నాగులేరు ఒడ్డున ఉన్నది. ఈ నాగులేరు నందు గల గంగాధర మాడుగులో స్నానం చేస్తే కాశీలోని మణికర్ణిక లో స్నానం చేసినంత పుణ్యం ప్రాప్తిస్తుందని ఇచ్చటి వారు భవిస్తారు. ఇచ్చట గంగాధర మడుగు నందు స్నానం చేసి పక్కనే ఉన్న పీర విద్యా పీఠము లేక వీరుల గురించి సందర్శిస్తారు. నదికి పడమరగా ఉన్న శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవస్వామిని, వీర్ల అంకాళమ్మ తల్లిని దర్శిస్తారు మరియు ఇతర దర్శనియ స్థనములు సందర్శిస్తారు కనుక కారంపూడి సందర్శన యాత్ర తీర్దయాత్రగా పరిగణించబడుతుంది. నాగులరు కృష్ణ నదికి ఉపనది. ఇది పల్నాటి ప్రాంతానికి గొప్ప జీవనధారము నదులు నాగరికతకు కేంద్రాలు, జన పశుపక్షాదులు జీవనముకు సరిపడ జలాన్ని ఇచ్చి పంటలకు అనుకూలంగా ఉంటాయి. ఈ విధంగానే నాగులరు ఒడ్డున కూడా పురాణ కాలం మరియు చరిత్రిక కాలం నుండి కారంపూడి,కొదమగుండ్ల, చర్లగుడిపాడు, దాచేపల్లి, గామలపాడు మొదలుగు గ్రామాల అభివృద్ధి చెంది పేరుగాంచినవి. పురాణల ఆధారంగా ఇచ్చటి ప్రజల భావన దక్షయజ్ఞ ధ్వంసం అనంతరం సతీ వియోగంతో పరమశివుడు విరగియై ఏకాంతంగా ఉండదలచి అంగలు -పంగాలు వేసుకుంటూ తన వాహనమైన నందిని ఇప్పటి నాగార్జునసాగర్ ప్రాంతంలో విడిచిపెట్టగా ఆ నంది నందికొండగా పేరోచ్చిందని శిరమున ఉన్న చంద్ర వంకను మాచర్ల ప్రాంత అడవులలో విడిచి పెట్టగా అది అర్ధ చంద్రకరములో తిరుగుతూ నదిగా మారింది అని అదే నేటి "చంద్రవంక " నది అని పరమశివుడు మెడలో నాగుపామును నాయకురాలి కనుమల ప్రాంతంలో విడిచిపెట్టగా అది ఒక ఏరు అయి పరిందని అదే నాగులేరు గా వాసికెక్కిందని పల్నాటి పెద్దల కధనం.

# మంగళగిరి లో లో రూ. 13 లక్షల విలువైన ఎల్వోసీ చెక్కుల అందజేత



**మంగళగిరి నవంబర్ 13 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

అనారోగ్యంతో బాధపడుతున్న మంగళగిరి వీవర్స్ కాలనీ కి చెందిన పొదిలి గీతాంజలి కి రూ. 8,00,000 లు, సిందే వెంకటేశ్వరరావు కు రూ. 5,00,000 విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్(ఎల్వోసీ) లు మంత్రి నారా లోకేష్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ముంజురయ్యాయి భాధితుల ఇంటికి వెళ్ళిమంజూరు పత్రాలను టీడీపీ నాయకులు అందజేశారు. ఈ పత్రాలను అందజేసిన వారిలో పట్టణ పార్టీ అధ్యక్షులు పడవల మహేష్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్,గుత్తికొండ ధనుంజయరావు,నల్లగొర్ల శ్రీరామకృష్ణ,తిరుమల శెట్టి హనుమంతరావువంగర లక్ష్మయ్య,,వంగర హనుమాన్, గోలి సాయి కిరణ్,జొన్నాదుల నాగ మల్లేశ్వరరావు,గోలి బాబురావు, నాగరాజు తదితరులు ఉన్నారు

# క్యాంటీన్‌లో నాసిరకం భోజనం -భద్రతా లోపాలపై కోకోకోలా కార్మికుల ఆవేదన

**మంగళగిరి నవంబర్ 13 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామ పరిధిలోని హిందుస్థాన్ కోకోకోలా బేవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ క్యాంటీన్‌లో వర్కర్లకు నాసిరకం భోజనం అందిస్తున్నారంటూ కార్మికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. భద్రతా ప్రమాణాల లోపం, పెరిగిన పని భారం కారణంగా పరిస్థితులు దారుణంగా మారాయని వారు ఆరోపించారు. గురువారం కోకో కోల కంపెనీ మెయిన్ గేటు వద్ద కార్మికులు నిరసన చేపట్టి యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంప్లాయిూస్ యూనియన్ అధ్యక్షుడు నాగళ్ల శ్రీధర్, గౌరవాధ్యక్షుడు రఘుపతుల రామ్మోహనరావు, ప్రధాన కార్యదర్శి వలివేటి ఆదినారాయణ మాట్లాడుతూ "గత ఆరు నెలల క్రితమే నాసిరకం ఆహారం, భద్రతా లోపాలపై అధికారులకు ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదు. ప్రతిరోజు అందించే భోజనంలో నాణ్యత లేకపోవడంతో కార్మికులు అనారోగ్యానికి గురవుతున్నారు" అని తెలిపారు. ప్రొడక్టివిటీ మీటింగ్‌లలో కూడా సమస్యను ప్రస్తావించినా యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తోందని వారు విమర్శించారు. "సరైన ఆహారం, శుభ్రమైన





వాతావరణం లేకుండా ఎలా పనిచేయగలం?" అని కార్మికులు ప్రశ్నించారు. ప్రారంభంలో 250 మంది ఉన్న ఈ యూనిట్‌లో వాలంటరీ రిటైర్మెంట్ ద్వారా వందమందిని తగ్గించడంతో ప్రస్తుతం 150 మంది ఉద్యోగులపై భారీ పని ఒత్తిడి పడిందని తెలిపారు. ముగ్గురు చేయాల్సిన పనిని ఇద్దరితో చేయించడంతోపాటు అదనపు పనులు మోపుతున్నారని ఆరోపించారు. మేనేజ్‌మెంట్ నిర్లక్ష్యమే ప్రమాదాలకు కారణమైందని కార్మికులు తెలిపారు. ఐటీఐ ఫ్రెషర్లను సరైన శిక్షణ లేకుండానే యంత్రాలపై పనిచేయించడంతో పలువురు గాయపడ్డారని, ఒకరికి కాలు కాలిపోవడం, మరొకరికి వేలి నరాలు తెగిన ఘటనలను యాజమాన్యం బయటకు రానివ్వకుండా దాచిపెడుతోందని వారు విమర్శించారు. క్యాంటీన్‌లో శుభ్రతా ప్రమాణాలు పాటించకపోవడం, సెలవుపై ఉన్న సిబ్బందికి బదులు ఫ్రెషర్లను బలవంతంగా పనిలోకి దింపడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. అనేకసార్లు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా స్పందన రాలేదని, దాంతో నిరసన చేపట్టడం తప్పనిసరైందని తెలిపారు. బ్రిటిష్ పాలన మాదిరిగా మారింది. మానవత్వం లేకుండా ఒత్తిడి పెడుతున్నారు" అని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణ చర్యలు తీసుకుని క్యాంటీన్‌లో నాణ్యమైన ఆహారం అందించాలి, పని భారం తగ్గించాలి, భద్రతా ప్రమాణాలు కట్టుదిట్టం చేయాలి, గాయపడిన వారికి పరిహారం చెల్లించాలి అని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, వందలాది మంది కార్మికులు పాల్గొన్నారు.

# మంగళగిరి రూరల్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన బ్రహ్మాం

**సత్వర న్యాయం - మహిళల రక్షణే, రోడ్డు ప్రమాదాల నివారణ ప్రధాన ధ్యేయం**



మంగళగిరి నవంబర్ 13 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)మంగళగిరి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా కొత్తగా నియమితులైన అధికారి ఏవి బ్రహ్మాం గురువారం బాధ్యతలు స్వీకరించారు. రేపల్లె, బాపట్ల, క్రోసూరు, నరసరావుపేట వన్‌టౌన్, నరసరావుపేట రూరల్ పోలీస్‌స్టేషన్లలో ఎస్సైగా విధులు నిర్వహించిన అనంతరం, సీఐగా పదోన్నతి పొంది అమరావతి పోలీస్‌స్టేషన్ మరియు రాష్ట్ర ఇంటెలిజెన్స్ విభాగంలో సేవలందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "బేసిక్ పోలీసింగ్‌కు ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు సత్వర న్యాయం అందించటం నా ముఖ్య లక్ష్యం. మంగళగిరి రూరల్ మండలం, దుగ్గిరాల మండల పరిధిలో బాధితులకు త్వరితగతిన న్యాయం చేయడానికి కృషి చేస్తాను. మహిళల భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తాను. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రమాదప్రదేశాలను పరిశీలించి తగిన చర్యలు చేపడతాను," అని తెలిపారు. అదేవిధంగా, గంజాయి, ఓపెన్ డ్రింకింగ్, చట్టవిరుద్ధ కార్యకలాపాలపై పై అధికారుల ఆదేశాల మేరకు నిరంతరం చర్యలు తీసుకుంటానని, ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటానని సీఐ హామీ ఇచ్చారు.ం

## ధాన్యం సేకరణ బాధ్యతలను అంకితభావంతో నిర్వహించి రైతాంగానికి మేలు చేయండి:

# డిసిఎంఎస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు పిలుపు







గుంటూరు నవంబర్ 13 (లక్ష్యం న్యూస్ )కలెక్టరేట్లో గురువారం ధాన్యం సేకరణ పై ఆర్కే ఎస్ సిబ్బందికి శిక్షణ, అవగాహన కార్యక్రమం జరిగింది ..జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి, జిల్లా నలుమూలల నుండి రైతు భరోసా కేంద్రాల సిబ్బంది హాజరయ్యారు. ఈ శిక్షణా కార్యక్రమాలను డిఎం తులసి తో కలిసి హరిబాబుప్రారంభించారు. ధాన్యం సేకరణ ,వాటి యొక్క నాణ్యత వివరాలను నిర్వహించాల్సిన, విధివిధానాలను తెలియజేశారు. ప్రదర్శనాత్మకంగా ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమాన్ని వడ్రాణం హరిబాబు పరిశీలించారు. ధాన్యం సేకరణ,వాటి నాణ్యత అంచనా




విధానాలను డిఎం తులసితో కలిసి పరిశీలించారు.

అనంతరం జరిగిన సభలో హరిబాబు మాట్లాడారు. ధాన్యం సేకరణ ,నాణ్యత నిర్ధారణ ను పారదర్శకంగా, అంకితభావంతో, బాధ్యతాయుతంగా నిర్వహించాలన్నారు. ఎటువంటి నిర్లక్ష్యానికి,, అవినీతికి పాల్పడితే సహించననీ హెచ్చరించారు. ఎమ్మెల్యేల ద్వారా నియమితులైన మీరంతా బాధ్యతగాపనిచేస్తేఅటు ఎమ్మెల్యేకు ,ఇటు డిసి ఎమ్మెస్ కు మంచి పేరువస్తుందని హరిబాబుఅన్నారు. రైతాంగానికి మేలు చేయడమే అంతిమ లక్ష్యంగా ముందుకు రావాలన్నారు. పనితీరును మెరుగుపరుచుకొని వారికి మరో అవకాశం ,శిక్షణ కల్పిస్తామన్నారు. అప్పటికి పనితీరులో మార్పు లేకపోతే కఠిన చర్యలు ఖాయమన్నారు. సీఎం చంద్రబాబు ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ,నారా లోకేష్ నాయకత్వంలోరైతాంగ అభ్యున్నతే లక్ష్యంగాకూటమి ప్రభుత్వం, డీసీఎంఎస్ పయనిస్తుందని ,అన్నారు. అలాగే పౌరసరఫరాల శాఖకు కూడా మంచి పేరు తీసుకురావాలని హరిబాబు ఆదేశించారు.

# బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్2025కు

## దరఖాస్తు చేసుకోవాలి...మున్సిపల్ కమిషనర్



**చిలకలూరిపేట నవంబర్ 13 లక్ష్యం న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వ పురపరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ఆదేశాల మేరకు, అనధికారంగా నిర్మించినభవనాలను రెగ్యులరైజ్ చేసుకునే అవకాశం బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్(బి.పి.యస్.%-%2025) ద్వారాకల్పించబడిందని మున్సిపల్ కమిషనర్ పి.శ్రీహరిబాబుతెలిపారు. సమీపంలో జారీ చేసినజి.ఓ.యం.యస్.నెం.225, తేదీ 12.11.2025 ప్రకారం, ఈ ఏడాది ఆగస్టు 31వ తేదీ లోపు నిర్మించిన భవనాలను మాత్రమే అపరాధ రుసుము చెల్లించి రెగ్యులరైజ్ చేసుకోవచ్చని ఆయనపేర్కొన్నారు. జి.ఓ. జారీ చేసిన తేదీ నుండి 120 రోజుల లోపు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు. ఇక నివాస భవనాల ఎత్తు 18 మీటర్లకు,వాణిజ్య భవనాల ఎత్తు 15 మీటర్లకు మించినట్లయితే ఫైర్ యన్.ఓ.సి. తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అలాగే 31.08.2025 తరువాత నిర్మించిన భవనాలకు ఈ పథకం వర్తించదని స్పష్టంచేశారు. తప్పుడుసమాచారంతో దరఖాస్తు చేసుకునే ఇంజనీర్ల లైసెన్సులను రద్దు చేసే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ అనధికారభవనాలను చట్టబద్ధం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ పి. శ్రీ హరిబాబు విజ్ఞప్తి చేశారు.




## మంగళగిరి లో లో రూ. 13 లక్షల విలువైన ఎల్వోసీ చెక్కుల అందజేత

**మంగళగిరి నవంబర్ 13 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి):**అనారోగ్యంతో బాధపడుతున్న మంగళగిరి వీవర్స్ కాలనీ కి చెందిన పొదిలి గీతాంజలి కి రూ. 8,00,000 లు, సిందే వెంకటేశ్వరరావు కు రూ. 5,00,000 విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్(ఎల్వోసీ) లు మంత్రి నారా లోకేష్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ముంజురయ్యాయి భాధితుల ఇంటికి వెళ్ళిమంజూరు పత్రాలను టీడీపీ నాయకులు అందజేశారు. ఈ పత్రాలను అందజేసిన వారిలో పట్టణ పార్టీ అధ్యక్షులు పడవల మహేష్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్,గుత్తికొండ ధనుంజయరావు,నల్లగొర్ల శ్రీరామకృష్ణ,తిరుమల శెట్టి హనుమంతరావువంగర లక్ష్మయ్య,,వంగర హనుమాన్, గోలి సాయి కిరణ్,జొన్నాదుల నాగ మల్లేశ్వరరావు,గోలి బాబురావు, నాగరాజు తదితరులు ఉన్నారు

# 10 వ వార్డు అధ్యక్ష కార్యదర్శులుగా అజారుద్దీన్, దరియావలి లు ప్రమాణ స్వీకారం..



**చిలకలూరిపేట నవంబర్ 13 లక్ష్యం న్యూస్**
ప్రత్తిపాటి గార్డెన్స్ లో బుధవారంనాడు జరిగిన నియోజకవర్గ స్థాయి పార్టీ కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవంలో పట్టణంలోని 10 వ వార్డు అధ్యక్ష కార్యదర్శులుగా షేక్ అజారుద్దీన్,షేక్ దరియావలి లు ప్రమాణ స్వీకార చేశారు అనంతరం మాజీమంత్రి శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఇరువురిని శాలవ తో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కూటమి ప్రభుత్వం యొక్క ప్రజా సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అదే విధంగా వైసీపీ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను సమర్ధవంతంగా తిప్పికొట్టాలని మార్గ దర్శనం చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు దాసరి ఉషారాణి.నియోజకవర్గ సమన్వయ కర్త నెల్లూరి సదాశివరావు.మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా.మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని.పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్.పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి,క్లస్టర్ ఇంచార్జి ముల్లా కరిముల్లా.యూనిట్ ఇంచార్జి అబ్దుల్ మజీద్.తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మురుకొండ మల్లిబాబు. టీడీపీ మున్సిపల్ పక్ష నాయకులు గంగా శ్రీనివాసరావు.వివిధ హెూదాల్లోని నాయకులు మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు

## కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావుకు ఘన సన్మానం

రచ్చబండ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహణ



**మంగళగిరి నవంబర్ 13 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన తెలుగుదేశం పార్టీ మంగళగిరి నియోజకవర్గ నాయకులు విన్నకోట శ్రీనివాసరావును రచ్చబండ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దేవతి భగవన్నారాయణ మాట్లాడుతూ, విన్నకోట శ్రీనివాసరావు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులు కావడం ఎంతో హర్షించదగ్గ విషయమని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని పదవులను అధిరోహించాలని, చేపట్టిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి కాపు కార్పొరేషన్ డైరెక్టర్ బాధ్యతలను తనకు కేటాయించిన మంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ రాష్ట్ర నాయకులు చీదెళ్ల వాసు, రచ్చబండ ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు పేర్ల కృష్ణ, మాజేటి బాలాజీ, పసుమర్తి మురళీకృష్ణ, బొడ్డు కోటేశ్వరరావు, పూర్ణచంద్రమౌళి, గార్లపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 18వ తేదీనాటికి అంబేద్కర్ భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తాం

## జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా





గుంటూరు సెప్టెంబర్ 13 (లక్ష్యం న్యూస్ )భారత రాజ్యాంగ నిర్మాత జయంతి ఏప్రిల్ 14 నాటికి అంబేద్కర్ భవన్, జాషువా భవన్ ల నిర్మాణాన్ని పూర్తి చేస్తామని గుంటూరు జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్అన్సారియహామీనిచ్చారు. మంగళవారం ఉదయం స్థానిక లాడ్జి సెంటర్ లోని డాక్టర్బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద ఏసీ కాలేజీ ఎదురుగా ఉన్న అంబేద్కర్ భవన్, డిగ్రీ కళాశాల ప్రాంతీయ విద్యా సంచాలకుల కార్యాలయ ప్రాంగణంలో అసంపూర్తిగా నిలిచిపోయిన జాషువా భవన్ ల నిర్మాణ పనులను తక్షణం ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాషువా పూలే పెరియార్ లిటరేచర్ ఫౌండేషన్ అధ్యక్షుడు, ఉపాధ్యక్షురాలు బి.విల్సన్ డాక్టర్ సుధా మూకిరిలు ఆమరణ నిరాహార దీక్షకు కూర్చున్నారు. ఈ దీక్షను శాసనమండలి మాజీ సభ్యులు కె. ఎస్.లక్ష్మణరావు ఇద్దరికీ పూల మాలలు వేసి ఆరంభింపచేశారు. ఇందుకు స్పందించిన జిల్లా కలెక్టర్ జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ చెన్నయ్య, గుంటూరు రెవెన్యూ డివిజన్ అధికారి, గుంటూరు పశ్చిమ మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లును ఆమరణ నిరాహార దీక్ష వద్దకు పంపించి సి ఎస్ ఆర్ నిధుల నుండి ఏప్రిల్ 14 నాటికి అంబేద్కర్ భవన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచుతామని అధికారుల ద్వారా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న వారికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల సమక్షంలో హామీనివ్వడంతో పాటు పండ్ల రసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. దీక్షకు మద్దతు ఇచ్చిన వారిలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు అన్నవరపు కిషోర్, వి సి కె పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు కైలా జయసుధ, మాల మహానాడు ఆర్గనైజింగ్ సెక్రటరీబత్తుల అనిల్,సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, మద్దు ప్రేమ జ్యోతి బాబు, డిబిఎఫ్ జాతీయ అధ్యక్షులు కొరివి వినయ కుమార్, తిప్పాబత్తిన గోవిందు, ఆల్ ఇండియా అంబేద్కర్ మిషన్ జిల్లా అధ్యక్షుడు మధిర శేషయ్యలు, దళిత బహుజన ప్రజాసంఘాల నాయకులు పెద్ద ఎత్తున ఉన్నారు.

# కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావు కు ఘన సన్మానం

- కులం కోసం పాటు పడిన విన్నకోట
- గుర్తింపు ఇచ్చిన నారా లోకేష్ కి ప్రత్యేక అభినందనలు
- కాపు జేపీసీ రాష్ట్ర అధ్యక్షులు చందు జనార్దన్



మంగళగిరి నవంబర్ 13 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)
ఉండవల్లి గ్రామంలో సీనియర్ తెలుగుదేశం నాయకులు, కాపు నాయకులు తోట సాంబశివరావు నివాసంలో గురువారం నాడు ఉదయం కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గా మంగళగిరి నియోజకవర్గం నుంచి ఎన్నికైన విన్నకోట శ్రీనివాసరావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాపు జేపీసీ అధ్యక్షులు చందు జనార్దన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చందు జనార్దన్ మాట్లాడుతూ విన్నకోటకు ఈ స్థానం కల్పించిన మంగళగిరి ఎమ్మెల్యే యువనేత ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కాపు ఉద్యమంలో మంగళగిరి నియోజకవర్గంలో ముఖ్యంగా తాడేపల్లి పాత్ర మరువలేదని అక్కడికి వచ్చిన కాపు సంఘ నేతలను ఉద్దేశించి ప్రశంసించారు. కాపు సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన విన్నకోటకు తగిన పదవి లభించిందని అభినందించారు.విన్నకోట శ్రీనివాసరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నేత మంగళగిరి ఎమ్మెల్యే ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లకు రుణపడి ఉంటానని... వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా.. ఈ పదవికి వన్నె తెచ్చే విధంగా నడుచుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం నిర్వహించిన సహచరుడు తోట సాంబశివరావుకు, చందు జనార్ధన్ కు,యువ నాయకులు దాసరి కృష్ణ, జొన్న రాజేష్, ఇతర ప్రముఖులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాపు నాయకులు చందు భవన్ నారాయణ, కాపు జాగృతి గుంటూరు జిల్లా కార్యదర్శి, జనసేన నేత జొన్న రాజేష్, తెలుగుదేశం మండల కార్యదర్శి దాసరి కృష్ణ, ఉండవల్లి గ్రామ అధ్యక్షులు వంగా నరేంద్ర, బసివి రెడ్డి, కేలి వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు చవ్వాకుల కోటేష్ బాబు, అంబటి తిరుపతిరావు, వీరిశెట్టి వెంకటేశ్వరరావు నానాజీ, తెలుగుదేశం నాయకులు ఎర్రం శెట్టి రాము, రంగిశెట్టి నరేంద్ర, భాస్కరరావు, శ్రీను, శ్రీనివాసరావు, కుసుమ, రమేష్, రాంబాబు, మోహన్ బాబు, శేషగిరి, కరుణాకర్, రాఘవ తెలుగుదేశం జనసేన బిజెపికి చెందిన నేతలు కాపు నాయకులు భారీగా పాల్గొన్నారు.

# మహాభాగ్యం...అయ్యప్ప దీక్షా పరులకు నిత్యాన్నదానం

- యర్రబాలెం శివాలయంలో ప్రతిరోజూ అయ్యప్పలకు ఉదయం, రాత్రి భిక్ష, మధ్యాహ్నం వేళలో చద్ది
- అన్నదాన కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ సహకారం.

**మంగళగిరి నవంబర్ 13 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
మాలధారణ చేసిన అయ్యప్ప భక్తులు కఠిన నియమాలతో దీక్ష చేస్తారు. ఉదయాష్టమ సంధ్యలలో స్వామికి పూజలు చేస్తూ ఏకభుక్తం తింటూ 41 రోజుల పాటు దీక్షను కొనసాగిస్తారు. కఠిన నియమాల్లో భిక్షకు, చద్దికి ఎంతో ప్రాధాన్యత ఉంది. అధికశాతం అయ్యప్ప భక్తులు భిక్ష, చద్దిని ఇళ్లల్లోనే చేస్తుంటారు. అయితే అయ్యప్ప దీక్షా పరులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం శివాలయంలో దాతల సహకారంతో భిక్ష, చద్ది కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. దీక్షలో ఉన్న అయ్యప్ప భక్తులకు భిక్ష, అన్నదానం చేయడానికి చాలా మంది దాతలు ముందుకు వస్తున్నారు. స్థానిక అయ్యప్ప దీక్షా పరులతో పాటు వివిధ పనుల నిమిత్తం దూర ప్రాంతాల నుంచి అమరావతి రాజధానికి వచ్చే అయ్యప్ప దీక్షా పరులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా భిక్ష, చద్ది చేసే అవకాశం కూడా కలుగుతుంది. ఉదయం, రాత్రి వేళల్లో భిక్ష (అల్పాహారం), మధ్యాహ్నం వేళ చద్ది (భోజనం) కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గత కొన్నేళ్లుగా ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ప్రతి రోజూ దాదాపు 150-200మంది అయ్యప్ప మాలధారులు ఉదయం, రాత్రి వేళల్లో భిక్ష, మధ్యాహ్నంవేళ చద్ది చేస్తోన్నారు. అయ్యప్ప దీక్షా పరుల అన్నదాన కార్యక్రమానికి స్థానిక దాతలతో పాటు నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ తన వంతు సహాయ సహకారాలు అందిస్తోన్నారు. అన్నదానానికి సంబంధించి అవసరమైన బియ్యం, కూరగాయలను అందిస్తోన్నారు. అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తోన్న మంత్రి నారా లోకేష్ కు, దాతలకు అయ్యప్ప దీక్షా పరులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.



# క్రమశిక్షణ గీత దాటొద్దు

## పార్టీ శ్రేణులకు భీమిలి ఎమ్మెల్యే గంటా హితవు

**మధురవాడ లక్ష్యం న్యూస్ నవంబర్ 13:**
పార్టీ ఔన్నత్యాన్ని పెంచే విధంగా ప్రజాసేవలో మమేకమవ్వాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. కొత్తగా నియమించిన భీమిలి నియోజకవర్గంలోని 9 జీవీఎంసీ వార్డు, క్లస్టర్, బూత్ కమిటీలతో గురువారం సింహాచలం కె. కన్వెన్షన్ లో ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రమశిక్షణ పునాదులపై నిర్మితమైన తెలుగుదేశంలో ప్రతి ఒక్కరికీ పార్టీ అధిష్టానం నిర్ణయమే శిరోధార్యమని తెలిపారు. కొత్త కమిటీ నియామకాల్లో అభిప్రాయ భేదాలుంటే స్వయంగా మాట్లాడి సర్దుబాటు చేస్తానని, క్రమశిక్షణ గీత దాటితే మాత్రం పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. కష్టపడి పనిచేసే వారికి పార్టీలో ఎప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవం కోసం స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని.. పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ముందుకు వెళ్తున్నామని చెప్పారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, మహిళలకు రాజకీయ రిజర్వేషన్లు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందించిన మహిళా పక్షపాత పార్టీగా తెలుగుదేశాన్ని అభివర్ణించారు. ప్రపంచ రాజకీయ పార్టీల్లో ఎక్కడా లేని విధంగా మంత్రి నారా లోకేష్ సారథ్యంలో కార్యకర్తల కోసం సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి, ప్రమాదవశాత్తు మృతి చెందిన వారికి రూ.5 లక్షల బీమా అందిస్తున్నామన్నారు. చనిపోయిన కార్యకర్తల కుటుంబాలకు లోకేష్ పెద్ద కొడుకులా నిలబడి ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా ఉచితంగా విద్య, వైద్యం అందజేస్తున్నారని ప్రశంసించారు. గత ఎన్నికల్లో కూటమికి ఏకపక్ష ఫలితాలు ఇచ్చిన ప్రజల అంచనాలకు తగ్గట్టు పని చేయాలన్నారు.



**ప్రపంచమంతా గూగుల్ ను వెతుకుతుంటే గూగుల్ విశాఖను వెతుక్కుంది**

సమాచారం కోసం ప్రపంచమంతా గూగుల్ వెతుకుతుంటే.. డేటా సెంటర్ కోసం గూగుల్ విశాఖను వెతుక్కుందని గంటా వ్యాఖ్యానించారు. గూగుల్ ప్రకటనతో విశాఖపట్నానికి అంతర్జాతీయ గుర్తింపు లభించిందని ఆయన తెలిపారు. సీఐఐ సదస్సులో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడుల ప్రకటన వెలువడుతోందని.. కనీసం 10 లక్షల మందికి ఉపాధి కలుగుతుందన్నారు. 98 వార్డు కార్పొరేటర్ పి.వి. నరసింహం అధ్యక్షత వహించిన కార్యక్రమంలో భీమిలి జెడ్పీటీసీ గాడు వెంకటప్పడు, మండల పార్టీ అధ్యక్షుడు సరగడ అప్పారావు, ఆనందపురం మండల పార్టీ అధ్యక్షుడు తాట్రాజు అప్పారావు, పద్మనాభం మండల పార్టీ అధ్యక్షుడు కోరాడ రమణ, కార్పొరేటర్లు గాడు చిన్ని కుమారి లక్ష్మి, లొడగల అప్పారావు, మొల్లి హేమలత, కూటమి నేతలు చిక్కాల విజయ్ బాబు, పిల్లా వెంకట్రావు, మొల్లి లక్ష్మణరావు, పంచదార్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



**వార్డు కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు వీరే**

1 వ వార్డు అధ్యక్షుడిగా తమ్మిన సూరిబాబు, ప్రధాన కార్యదర్శిగా దండి వెంకటేష్, 2 వ వార్డు అధ్యక్షుడిగా జీరు వెంకట సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా బర్ల రామసూరి రాయలు, 3 వ వార్డు అధ్యక్షుడిగా గొలగాని నరేంద్ర కుమార్, ప్రధాన కార్యదర్శిగా కనకల అప్పలనాయుడు, 4 వ వార్డు అధ్యక్షుడిగా పాసి నరసింగరావు, ప్రధాన కార్యదర్శిగా చీపుల్ల శ్రీను, 5 వ వార్డు అధ్యక్షుడిగా నాగోతి వెంకట సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా ఈగల రవికుమార్, 6 వ వార్డు అధ్యక్షుడిగా గరే గుర్నాథ్, ప్రధాన కార్యదర్శిగా లొడగల జానకిరాం, 7 వ వార్డు అధ్యక్షుడిగా కానూరు అచ్యుతరావు, ప్రధాన కార్యదర్శిగా బైపిల్లి శ్రీరామ్మూర్తి, 8 వ వార్డు అధ్యక్షుడిగా చెట్టుపల్లి సన్యాసిరావు, ప్రధాన కార్యదర్శిగా లొడగల రామారావు, 98 వ వార్డు అధ్యక్షుడిగా పంచదార్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా బూర్ల కనకారావు నియమిలయ్యారు.

# కేసానుపల్లి గ్రామంలో రూ.40 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైన్ ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అరవింద బాబు





**నరసరావుపేట నవంబరు 13 (లక్ష్యం న్యూస్)::**
నరసరావుపేట మండలం కేసానుపల్లి గ్రామంలో రూ.30 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు, రూ.10 లక్షలతో సైడ్ డ్రైన్ల నిర్మాణ పనులకు నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో నరసరావుపేట నియోజకవర్గంలో అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు సమాంతరంగా ముందుకు సాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలు అందేలా కట్టుబడి ఉంది. గత వారం రోజుల్లోనే నియోజకవర్గంలో దాదాపు రూ.3 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాం. అందులో ఆర్ డబ్ల్యు ఎస్ ఆధ్వర్యంలో రూ.1.50 కోట్లతో మంచినీటి కుళాయిలు, మంచినీటి నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఇది రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన సూపర్ సిక్స్ హామీల్లో భాగం. ప్రతి ఇంటికీ మంచినీరు, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు అందేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది" అని పేర్కొన్నారు. కేసానుపల్లి గ్రామంలో సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణం ద్వారా గ్రామస్థుల రవాణా, పరిశుభ్రత సమస్యలు పరిష్కారమవుతాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ శ్రీ శ్రీ సాగర దుర్గా అమ్మవారి ప్రధమ వార్షికోత్సవం లో సిరమ్మ





**భీమిలి లక్ష్యం న్యూస్ నవంబర్ 13**

భీమిలి నియోజకవర్గం , పద్మనాభం మండలంలోని మద్ది గ్రామంలో నిర్వహించే శ్రీశ్రీ శ్రీ సాగర దుర్గా అమ్మవారి ప్రధమ వార్షికోత్సవం ఆహ్వానం మేరకు ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వై.యస్.ఆర్.సి.పి జిల్లా అధ్యక్షులు భీమిలి నియోజకవర్గం సమన్వయ కర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె లిచిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ గురువారం ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీశ్రీశ్రీ సాగర దుర్గా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయ కమిటీ పెద్దలు సిరమ్మకు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం శ్రీశ్రీశ్రీ సాగర దుర్గా అమ్మవారి పీఠం నకు వచ్చిన పరమాత్మ నంద గిరి స్వామి, శ్రావణ చైతన్య నంద స్వామీ జీల అశీర్వాదం పొందారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్తీక మాసంలో శ్రీ శ్రీ శ్రీ సాగర దుర్గా అమ్మవారు వార్షికోత్సవం చేయడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. సాగర దుర్గా అమ్మవారు కరుణా కటాక్షాలు గ్రామ ప్రజలందరిపై ఉండాలని ఆమె ప్రార్థించారు. సాగర దుర్గా అమ్మ వారు మహిమ గల తల్లి అని కొనియాడారు.తదనంతరం అక్కడ నిర్వహించిన అన్నప్రసాదం కార్యక్రమం లో పాల్గొని భక్తులకు స్వయంగా ప్రసాదం వితరణ గావించారు.

ఈ కార్యక్రమంలో పద్మనాభం ఎం.పీ.పి. క%శీ%టుభుక్త రాంబాబు, మద్ది సర్పంచ్ బుగత సత్యనారాయణ, ఆనందపురం మండల పార్టీ ప్రతినిధి మరియు వై యస్సార్ సీపీ సీనియర్ నాయకులు మజ్జి వెంకట రావు, స్థానిక ముఖ్య నాయకులు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీనియర్ నాయకులు మంజుల రాములు ఘన సన్మానం




**మాచర్ల ఇంచార్జ్ : నవంబర్ 13 గురువారం ( లక్ష్యం న్యూస్ )**

మాచర్ల పట్టణంలోని మానకొండ కళ్యాణ మండపంలో శాసనసభ్యులు శ్రీ జోల కంటి బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో మాచర్ల నియోజకవర్గ కార్యకర్తల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో మాచర్ల పట్టణంలోని 11వ వార్డు సీనియర్ నాయకులైన మంజుల రాములు 1983 నుంచి తెలుగుదేశం పార్టీకి సీనియర్ నాయకుల వ్యవహరిస్తూ వారి కుటుంబం నుంచి మూడుసార్లు కౌన్సిలర్ గా పోటీ చేసి గెలుపొంది ఉండి ఉన్నారు వీరి కుటుంబం తెలుగుదేశం పార్టీకి వీర అభిమానులుగా ఉన్నారు మీరు కష్టానికి ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి గారి చేతుల మీదుగా ఈరోజు ఘనంగా సత్కరించున్నారు.

# ఐగ్రో పాఠశాలలో ఉత్సాహంగా కొనసాగుతున్న రెండో రోజు ఆటల పోటీలు





**నరసరావుపేట నవంబర్ 13 (లక్ష్యం న్యూస్) ::**


పల్నాడు జిల్లా నరసరావుపేట స్థానిక ఐగ్రో ఇంటర్నేషనల్ పాఠశాలలో గురువారం రెండో రోజు ఉత్సాహ భరితంగా కొనసాగుతున్న వివిధ క్రీడాంశాల ఆటల పోటీలు, ఆయా సాంస్కృతి కార్యక్రమాలు.ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి వేల్పుల సింహాద్రి యాదవ్ ముఖ్య అతిథిగా విచ్చేసి బాలికల కోకో ఆటను ప్రారంభించారు. ఈ సందర్భంగా సింహాద్రి యాదవ్ మాట్లాడుతూ పల్నాడు జిల్లా నరసరావుపేటలో సి.బి.ఎస్.ఈ. పాఠశాల ను స్థాపించి గ్రామీణ,పట్టణ ప్రాంతాలలో ఉన్న విద్యార్థులకు, నాణ్యమైన విద్యను అందిస్తున్నందుకు పాఠశాల యజమాన్యం వారికి అభినందనలు తెలియజేశారు. క్రీడాకారులు పట్టుదలతో, క్రమశిక్షణతో, బహుమతులు గెలుచుకొని, తల్లిదండ్రులకు, గ్రామానికి, పాఠశాలకు, ఉపాధ్యాయులకు, మంచి పేరు తీసుకురావాలనీ,ఆటల్లో ఓడినవారు నిరుత్సాహ పడరాదని,గెలిచినవారు గర్వపడరాదని, గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు.పాఠశాల చైర్మన్ పల్లబో తుల వెంకట్ మాట్లాడుతూ తమ పాఠశాలలో మూడు రోజుల పాటు జరిగే వివిధ క్రీడాంశాల ఆటల పోటీలు, ఆయా సంస్కృతి కార్యక్రమాలు రెండో రోజు విజయవంతంగా సాగాయని హర్ష వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ దీవి శేష సాయి,వైస్ ప్రిన్సిపల్ ఎండ్లూరి చంద్రబాబు,అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది విశ్వనాథ్,సాయిబాబా,సాయి, డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియం డెవలప్మెంట్ సొసైటీ అడ్వైజర్ మరియు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మాజీ ఇంచార్జి సభ్యులు స్టేడియం ఎస్.కె. జిలాని మాలిక్, వేల్పుల

# కన్నుల పండుగగా శ్రీ వరాహా లక్ష్మీనృసింహ స్వామి వారి స్వర్ణ పుష్పార్చన, నిత్య కళ్యాణం



విశాఖపట్నం, నవంబర్ 13.(లక్ష్యం న్యూస్)

వైభవంగా శ్రీ స్వామివారి స్వర్ణ పుష్పార్చన సింహాచలం ఆలయ వైదిక సిబ్బంది ఆలయ అధికారులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తముగా శ్రీ స్వామి వారికి 108 బంగారు పుష్పాలతో అత్యంత వైభవంగా స్వర్ణ పుష్పార్చన జరిపించారు. ఈ సేవలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై తరించారు. సింహాచల పుణ్య క్షేత్రములో దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా స్వర్ణ పుష్పార్చన వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామి వారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్దంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపములో వేదికపై అధీష్టింప జేసి వేద మంత్రాలు నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామి వారి స్వర్ణ పుష్పార్చన , సేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా భక్తులు శ్రీ స్వామి వారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు.



**అంగరంగ వైభముగా స్వామి వారి నిత్య కల్యాణం సింహాచలం,**

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మ్యూజియం సందర్శించి విశాఖను కొనియాడారు



**విశాఖపట్నం లక్ష్యం న్యూస్ నవంబర్ 13**

గురువారం సాయంత్రం రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ %ఖ% 142 యుద్ద విమాన మ్యూజియం, అదే ఆవరణలో నూతనముగా ఏర్పాటుచేసిన "మాయా వరల్డ్" లను సందర్శించారు. తదుపరి మంత్రి వర్యులు కందుల దుర్గేశ్ విఎంఆర్డిఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ఇరువురు ఇటీవలే ప్రారంభించిన హెలికాప్టర్ మ్యూజియం ను సందర్శించారు. ఈ సందర్భంగా హేలీ మ్యూజియం వివరాలను మంత్రికి ఎం వి ప్రణవ్ గోపాల్ వివరించారు. విశాఖ కి వచ్చే పర్యాటకులను, సందర్శకులను ఆకర్షించేలా హేలీ మ్యూజియం ను అందుబాటులోకి తీసుకువచ్చామని వివరించారు. అలానే కైలాసగిరి పై త్రిశూల్ ప్రాజెక్ట్ ను వచ్చే శివరాత్రి నాటికి అందుబాటులో కి తీసుకువస్తామని, దేశంలోనే అతి పొడవైన గ్లాస్ బ్రిడ్జి ను కూడా త్వరలోనే ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. విశాఖ అంటే పర్యాటకానికి చిరునామా గా తీర్చిదిద్దుతామని మంత్రికి వివరించారు. పర్యాటకులను ఆకర్షించేలా పలు ప్రాజెక్టులను అందుబాటులోకి తీసుకువచ్చిన వి.ఎం.ఆర్.డి .ఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ని పర్యాటక శాఖ మంత్రి వర్యులు కందుల దుర్గేశ్ అభినందలు తెలిపి, ప్రశంసించారు. తదనంతరం మంత్రివర్యులు శాలువాతో సత్కరించి, జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో విఎంఆర్డిఏ అధికారులు లివిశాఖ నగర జనసేన బీసీ నాయకులు జాతీయ బీసీ ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కోసూరి శ్రీనివాస్ రావు, 31 వ వార్డు జనసేన ఇన్చార్జి డాక్టర్. మర్రివేముల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాటశాలల అభివృద్ధికి కృషి

## : ఎంఈఓ కోట్ల కోటేశ్వరరావు



**విజయపురిసౌత్ : నవంబర్ 13 గురువారం ( లక్ష్యం న్యూస్ )**

ప్రభుత్వ పాటశాలల అభివృద్ధికి కృషి చేస్తానని మాచర్ల ఎంఈఓ-1 కోట్ల కోటేశ్వరరావు అన్నారు.ఎంఈఓ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కోటేశ్వరరావు ను స్థానిక ప్రభుత్వ ఉన్నత పాటశాల ఎస్ఎంసి చైర్మన్ పాత్లావత్ రాంచంద్ నాయక్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాటశాలల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ ముస్లిం మైనారిటీ నాయకుడు మస్తాన్,రావుల శ్రీను,కోదండ రామ్ నాయక్, ఉపాద్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# సార్ -2026 శిక్షణకు సన్నద్ధం

## : బీఎల్ఓలతో మాచర్ల తహసీల్దార్ వీసీలో భేటీ



**మాచర్ల,( లక్ష్యం న్యూస్)**

రానున్న స్పెషల్ సమ్మరీ రివిజన్ (%హ×=%-2026) ప్రక్రియకు సంబంధించి బీఎల్ఓ (బూత్ లెవెల్ ఆఫీసర్లు)లకు ఇవ్వాల్సిన శిక్షణపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి (%జజూ,ూ%) నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ (వీసీ)లో మాచర్ల తహసీల్దార్ కిరణ్ కుమార్ పాల్గొన్నారు. స్థానిక బీఎల్ఓలతో కలసి తహసీల్దార్ కిరణ్ కుమార్ వీసీలో కూర్చుని సీఈవో ఆదేశాలను స్వీకరించారు.అత్యంత కీలకం %హ×=-2026%ఎన్నికల సంఘం ప్రతి సంవత్సరం నిర్వహించే ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం %హ×=%-2026 అత్యంత కీలకమైందని, దీనిని సమర్థవంతంగా నిర్వహించడంపైనే ఓటు హక్కు నమోదు ప్రక్రియ ఆధారపడి ఉంటుందని సీఈవో ఈ సందర్భంగా అధికారులకు వివరించారు.ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు మరియు తొలగింపులకు సంబంధించి బీఎల్ఓలు తప్పనిసరిగా పాటించాల్సిన మార్గదర్శకాలపై సీఈవో స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బీఎల్ఓలందరికీ సరైన అవగాహన కల్పించేందుకు వీలుగా శిక్షణ కార్యక్రమాలను వెంటనే ప్రారంభించాలని తహసీల్దార్ను ఆదేశించారు.వీసీ అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ... సీఈవో సూచనల మేరకు మండలంలో %హ×=%-2026 శిక్షణను యుద్ధప్రాతిపదికన చేపడతామని, ఓటర్ల జాబితాలో ఎటువంటి తప్పులు, లోపాలు లేకుండా చూసేందుకు కృషి చేయాలని బీఎల్ఓలకు సూచించారు.

# సి ఐ ఐ సమ్మిట్ ని స్వాగతిస్తున్నాం

## : ప్రియాంక దండి

**విశాఖపట్నం లక్ష్యం న్యూస్ నవంబర్ 13**



శుక్రవారం, శనివారం విశాఖలో జరగబోయే సి ఐ ఐ సమ్మిట్ ని స్వాగతిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ విశాఖ తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ ప్రియాంక దండి ప్రకటన విడుదల చేసారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా నిర్వహిస్తున్న పెట్టుబడుల సదస్సులో సుమారు 9.5 లక్షల కోట్లు పెట్టుబడులకు ఒప్పందం జరగవచ్చని అంచనాలు ఉన్నాయని, ఆచరణలోకి వస్తే రాష్ట్ర అర్థిక పరిస్థితి మెరుగు పడుతుందని, ఎదరికో ఉపాధి అవకాశాలు వస్తాయని, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మరియు ఐ టీ శాఖ మంత్రి నారా లోకేష్ కృషిని అభినందిస్తున్నామని ప్రియాంక అన్నారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO